# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

మంగళవారం

20.01.2026


## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి భాధ్యత

- వంగర ఎస్సై దివ్య

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరపోలీస్ స్టేషన్ పరిధిలో సెంటర్ వద్ద ఎస్సై దివ్య ఆధ్వర్యంలో గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రవేశ పెట్టిన చాతీతీఅజవ చాశ్రీఅజవ ప్రోగ్రామ్ మరియు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించడం జరిగిందిఈ సందర్బంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడతు రోడ్డు ప్రమాదాలు నివారించాల్సిన భాధ్యత ప్రజలందరి ఒక కుటుంబం లో ఒక వ్యక్తి మరణించడం అంటే అతను మన మధ్యనుండి వెళ్లిపోవడం వలన కుటుంబం రోడ్డు మీద పడడందీనికి ప్రాథమిక కారణాలు హెల్మెట్ లేకపోవడం, అతి వేగం, మద్యం సేవించడం వంటివి మూల కారణమని ఇలాంటి సమస్యలను ప్రమాదాల బారిన పడకుండా వాహనదారులను రక్షించే బాధ్యత పోలీస్ బృందం చొరవ చూపు ప్రమాదాలను అరికట్టడం మరియు వెహికల్ చెకింగ్ చేసి ఫైన్స్ విధించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పోలీస్ వారు వాహనదారులను పట్టుకొని కౌన్సిలింగ్ ఇస్తూ అరికట్టడంలో జాగ్రత్తగా గమ్యం చేరడం కోసం వారికి ఒక హేచ్చరికలా సూచనలను రోడ్డుకు ఇరువైపులా సూచిక బోర్డులను ఇరువైపులా పోలీస్ శాఖ తరపున అమర్చామని వాహనదారులు ప్రాణాలను రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా ఉండడమే తెలుసు శాఖఉద్దేశ్యం మనీదయచేసి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు వ్యక్తి గతంగా భాధ్యత వహించాలని ప్రజలతో ప్రమాణం చేయించారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ముక్కాముల బేబీ సరోజిని దశదిన ఖర్మ కార్యా క్రమం

- పాల్గొన్న ప్రముఖులు..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని ముక్కాముల బేబీ సరోజిని ఇటీవల నిర్యాణం చెందారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ ఎస్టేట్ లో నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమానికిశేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ , బాలింగ్ యాదగిరి గౌడ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ ,వెంకటేశ్వరరావు, మహేందర్ ముదిరాజ్ , నాని, వంశీ, గోకినేపల్లి రమేష్, వినోద్, వినయ్ తదితరులు, అలాగే కుటుంబ సభ్యులు బాబ్జీ , వల్లభనేని సత్యనారాయణ , సుధీర్ బాబు కలిసి మియాపూర్ ఎస్ఆర్ ఎస్టేట్స్ ను సందర్శించి, పటానికి నివాళులు అర్పించారు. శోకతప్త కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అండగా నిలిచారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం, శాంతి, మనోబలాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ముక్కాముల బేబీ సరోజిని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.



## తాండూరు మున్సిపల్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు,జనవరి 19 నీలగిరి వార్త :

తాండూరు మున్సిపల్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు పట్టణంలో ఉడెఫ్ యుఐడిఎఫ్ స్కీం ద్వారా మంజూరైన రూ. 18.70 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. తాండూరులో అంబేద్కర్ పార్క్ దగ్గర పాత పంప్ హౌస్, కొత్త పంప్ హౌస్ మరియు బాలాజీ పార్క్ దగ్గర గల ఖాళీ స్థలము ప్రొటెక్షన్ మరియు అభివృద్ధి చేయుటకు రూ. 1.10కోట్లతో శంకుస్థాపన ,తాండూరు పట్టణంలోని గొల్ల చెరువు దగ్గర నీటి కాలుష్యము నివారించుటకు రాఘవేంద్ర దేవాలయం నుండి ఈద్గా వరకు జ.జ డ్రైన్ నిర్మాణం చేయుటకు రూ. 90 లక్షలతో శంకుస్థాపన,తాండూరు పట్టణంలోని ఇందిర నగర్ లో వార్డు 1 నుండి 36 వార్డు వరకు మరియు పట్టణంలోని వివిధ ప్రదేశాలలో జ.జ డ్రైన్ మరియు కల్వర్టు నిర్మాణానికి రూ. 5 కోట్లతో శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరూ. 18.70 కోట్లతో పలు అభివృధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. గతంలో లాగ శిలాఫలకాలు వేయను, నేను మాటలు చెప్పను, అభివృద్ధి చేసి చూయిస్తానని అన్నారు. 2028 వరకు మన తాండూరు మున్సిపల్ ఏర్పాటు అయ్యి 75 సంవత్సరాలు పూర్తి కాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





## రాష్ట్రంలోమంత్రులమధ్య పంచాయితీ

# వెనుక మతలబు ఏందబ్బా?





- తెలంగాణరాష్ట్రరాజకీయాల్లో కీలక పరిణామాలుచోటు?
- కొద్దిరోజులుగా మంత్రులపైన వస్తున్న కథనాలు,ఖండనలుఆసక్తి కరం
- మంత్రులపైన ఆరోపణలు చేయటం పైన సీఎం రేవంత్ సీరియస్?
- అదే సమయంలో రేవంత్ వ్యాఖ్యల పైనా మండిపడ్డ మాజీమంత్రి హరీష్
- సంచలన విషయాల్ని మీడియాకు వెల్లడించిన హరీష్ రావు
- సింగరేణిటెండర్లలో సీఎంరేవంత్,భట్టి, కోమటిరెడ్డిల మధ్య వాటాలలొల్లి?
- అదే సమయంలో రేవంత్ వ్యాఖ్యల పైనా మండిపడ్డ బీఆర్ఎస్ నేత
- ఐఏఎస్ లను జర్నలిస్టుల్ని పశువుల్ని చేస్తున్నారని ఆయన ఆరోపణలు
- మేడారం టెండర్లలో మంత్రులు పొంగులేటి,సురేఖల పంచాయితీ
- మద్యం హోలోగ్రామ్ టెండర్లలో మంత్రి జూపల్లి సీఎం రేవంత్ మధ్య వివాదం
- కోమటిరెడ్డి,రేవంత్ మధ్య పంచాయితీ లేదా?అంటూహరీష్ ప్రశ్నలవర్షం
- ఇదే సమయంలో మీడియా సంస్థలకు కీలక సూచనలు చేసిన సీఎం రేవంత్?

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న నేపథ్యం. గత వారం రోజులుగా మంత్రుల పైన వస్తున్న కథనాలు ఖండనలు ఆసక్తి కరంగా మారాయి. మంత్రుల పైన ఆరోపణలు చేయటం పైన సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. మీడియా సంస్థలకు కీలక సూచనలు చేసారు. ఇదే సమయంలో మంత్రుల మధ్య పంచాయితీల గురించి మాజీ మంత్రి హరీష్ సంచలన విషయాలను వెల్లడించారు. అదే సమయంలో రేవంత్ వ్యాఖ్యల పైనా మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ సంచలన వ్యాఖ్యలు చేసారు. సింగరేణి టెండర్లలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మధ్య వాటాల పంచాయితీ నడుస్తోందని ఆరోపించారు. అందుకే ఐఏఎస్, జర్నలిస్టులను బలి పశువులను చేస్తున్నారని ఆయన ఆరోపణలు గుప్పించారు. మేడారం టెండర్లలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ మధ్య పంచాయితీ జరగలేదా అని మాజీ మంత్రి ప్రశ్నించారు. అదే విధంగా పొంగులేటి కంపెనీ టెండర్లు దక్కించుకున్నది నిజం కాదా అని నిలదీశారు. మద్యం హోలోగ్రామ్ టెండర్లలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం రేవంత్ మధ్య వివాదం కాలేదా అంటూ హరీష్ ప్రశ్నలు సంధించారు. ప్రివ్యూ షోలకు రేట్ల పెంపులో మంత్రి కోమటిరెడ్డి, సీఎం రేవంత్ మధ్య పంచాయితీ లేదా అంటూ హరీష్ వరుసగా ప్రశ్నల వర్షం కురిపించారు. బీఆర్ఎస్ నేతలు, జర్ నలిస్టులపై సిట్‌లు వేస్తారని.. మరి సీఎం, మంత్రుల మధ్య జరుగుతున్న అంశాల్లో సిట్ ఎందుకు వేయరని నిలదీశారు. అదే విధంగా ముఖ్యమంత్రికి తెలియకుండా సిట్ వేసారని చెబుతున్నారని అదే నిజమైతే రేవంత్ ఫెయిల్ అయినట్టే అని హరీష్ టార్గెట్ చేసారు. బీఆర్ఎస్ గద్దెలను కూల్చితే దుమ్ము.. దుమ్ము అయిపోతావ్ అంటూ హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. హౌలా మాటలు బంద్ పెట్టి.. ముందు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని హితవు పలికారు. కేబినెట్‌లో రైతుబంధు, ఎరువులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ జరగలేదని హరీశ్ తెలిపారు. 20 లక్షల విద్యార్థుల జీవితాలతో రేవంత్ ఆటలాడుకుంటున్నాడని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ అప్పటి సీఎం అంజయ్యను అవమానించారని, ఆ అవమానంతోనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ భూస్థాపితం కావాలనే టీడీపీని నెలకొల్పారని తెలిపారు. కాంగ్రెస్ భూస్థాపితం చేయడానికి గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్టీఆర్ పోరాడాడని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌కు మనశ్శాంతి కలగాలంటే కాంగ్రెస్ భూస్థాపితం కావాలన్నారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదని స్పష్టం చేశారు.

# పండుగకెళ్లి తిరుగు పయనం కష్టాలు

## విజయవాడ బస్సులో తొక్కిసలాట

- పండుగసెలవులుముగిసిపల్లెటూర్ల నుండిపట్నంబాట పట్టినపరిస్థితి
- టోల్ గేట్ల వద్దకిలోమీటర్ల మేర వాహనాలక్యూలుదర్శనం
- స్పెషల్ బస్సులు ఖాళీలేక ఆర్డినరీ బస్సుల్లోఇరుక్కునిప్రయాణం
- ఈ క్రమంలో పల్నాడుజిల్లా వినుకొండ లో ప్రమాదంనలుగురికి తీవ్రగాయాలు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



పండుగ సెలవులు ముగిశాయి. విద్యాసంస్థలు, ఆఫీసులు తిరిగి తెరచుకోవడంతో ఊళ్లకు వెళ్లినవారంత మళ్లీ పట్నంబాటపట్టారు. ఈ క్రమంలో బస్సులు, రైళ్లలో ప్రయాణికుల రద్దీ భారీగా కనిపిస్తోంది. టోల్ గేట్ల వద్ద కూడా కిలోమీటర్ల మేర వాహనాల క్యూలు దర్శనమిస్తున్న నేపథ్యం. రైళ్లలో జనరల్ బోగీలతో పాటు స్లీపర్ కంపార్టుమెంట్లు కూడా కిక్కిరిసి కనిపిస్తున్నాయి. తిరుగుపయనంలో టికెట్లు దొరక్క స్పెషల్ బస్సులూ ఖాళీ లేక, ఊపిరి తీసుకునేందుకు కూడా గ్యాప్ లేనంతమంది ప్రయాణికులు ఆర్డినరీ బస్సుల్లో ఇరుక్కుని ప్రయాణిస్తున్నారు సీట్ల కోసం గొడవలు పడుతున్నారు. ఈ క్రమంలో పల్నాడు జిల్లా వినుకొండలో బస్సు ఎక్కే క్రమంలో తొక్కిసలాట జరిగింది. పండుగ సెలవులు ముగియడంతో వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ గ్యారేజ్ వద్ద ఈ ఘటన జరిగింది. తిరుగు ప్రయాణాలతో బస్టాండ్ ప్రయాణికుల తో కిక్కిరిసిపోయింది. విజయవాడకు వెళ్లే బస్సుఎక్కే క్రమంలో ప్రయాణికుల మధ్య తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి.

# కాళేశ్వరంవిచారణపై హైకోర్టుకీలకనిర్ణయం

## ఫిబ్రవరి 25 వరకుఊరట!

- కేసీఆర్,హరీష్ ,స్మితా సబర్వాల్,ఎస్కేజోషిల పిటీషన్ లపై విచారణ
- జస్టిస్ పీసీఘోష్ కమిషన్ విచారణపై హైకోర్టు తాజా ఉత్తర్వులు జారీ!
- అప్పటి వరకు పిటిషనర్లపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని స్పష్టం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణపై తెలంగాణ హైకోర్టులో సోమవారం కీలక విచారణ జరిగింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, మాజీ సీఎస్ ఎస్కే జోషి దాఖలు చేసిన పిటిషన్లను న్యాయస్థానం విచారించింది. తమపై జరుగుతున్న విచారణపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వారు దాఖలు చేసిన ఈ పిటిషన్ల విషయంలో కోర్టు తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం గతంలో దాఖలు చేసిన కౌంటర్ సమాధానానికి బదులుగా, పిటిషనర్లు తమ రిప్లై (సమాధానం) ఫైల్ చేశారు. ఇరుపక్షాల వాదనలను విన్న గౌరవ హైకోర్టు, ఈ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 25వ తేదీకి వాయిదా వేసిందిఅప్పటి వరకు పిటిషనర్లపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేస్తూ, వారికి తాత్కాలికంగా ఊరట కల్పించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ విచారణ తీరును సవాల్ చేస్తూ వీరు కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే!ఫిబ్రవరి 25న జరగబోయే విచారణలో కోర్టు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అప్పటివరకు ఈ కేసులో ఎలాంటి పురోగతి ఉంటుందో అని రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ప్రభుత్వం మరియు కమిషన్ తమ వాదనలను బలంగా వినిపిస్తుండగా, పిటిషనర్లు తమ వైపు న్యాయం ఉందని వాదిస్తున్నారు.

# టీడీపీ క్యాడర్ కు సీఎం రేవంత్ సంచలన పిలుపు!

- కేసీఆర్ ను,బీఆర్ఎస్ ను వందమీటర్ల గొయ్యితీసి పాతిబెట్టాలి
- అదే ఎన్టీఆర్ కుసమర్పించే నిజమైననివాళి
- తెలంగాణలోఎన్టీఆర్ కు అభిమానులు చంద్రబాబు కు అనుచరులు ఉన్నారు
- టీడీపీనిలేకుండాచేయాలని చూసిన బీఆర్ఎస్ దిమ్మెలు కూల్చాలి
- చంద్రబాబునుదెబ్బతీసినోళ్ల పై పగ తీర్చుకోవాలి
- టీడీపీని,పొగుడుతూ రేవంత్ చేసినవ్యాఖ్యలతో తీవ్రస్థాయిలోచర్చ



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణలో ఒకప్పుడు ఓట్లు, సీట్లు, క్యాడర్ తో పటిష్టంగా ఉన్న టీడీపీ.. రాష్ట్ర విభజన తర్వాత కుదేలైంది. దీనికి ప్రధాన కారణం తెలంగాణ సెంటిమెంట్. తెలంగాణ తెచ్చిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమే రాజకీయాలు చేయాలని, ఇతరులెవరూ ఉండొద్దనే విధంగా కేసీఆర్, ఆయన కుటుంబం చేసిన ప్రయత్నాలతో టీడీపీ ఇక్కడ కనుమరుగైన విశయం తెలిసిందే! తిరిగి ఇప్పుడు తన మాజీ పార్టీ టీడీపీకి ప్రాణం పోసేందుకు ప్రయత్నం స్తున్నారో లేక కాంగ్రెస్ బద్ధ శత్రువును టార్గెట్ చేయాలనుకుంటున్నారో? తెలియదు కానీ సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ టీడీపీ క్యాడర్ కు అనూహ్య పిలుపునిచ్చారు.ఖమ్మంలో జరిగిన సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో ఎన్టీఆర్ కు అభిమానులు,చంద్రబాబుకుసహచరులు,అనుచరులు ఉన్నారని తెలిపారు. వాళ్లందరికీ తన విజ్ఞప్తి ఒక్కటేనని, తెలంగాణలో టీడీపీని లేకుండా చేయాలని చూసిన బీఆర్ఎస్ దిమ్మెలు కూలాలన్నారు. అదే ఎన్టీఆర్ కు నిజమైన నివాళి అన్నారు. తద్వారా తమ ఉమ్మడి శత్రువును రూపుమాపేందుకు కాంగ్రెస్ పార్టీతో కలిసి రావాలని టీడీపీని కోరినట్లయింది.తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ ఉండొద్దని తెలుగు దేశం పార్టీ నాయకత్వాన్ని దెబ్బతీసిన కేసీఆర్ ను, బీఆర్ఎస్ ను వంద మీటర్ల గొయ్యి తీసి పాతిబెట్టినప్పుడే ఎన్టీఆర్ కు నివాళి అని రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ గద్దెలు దిగాలని, ఊర్లలో బీఆర్ఎస్ దిమ్మెలు కూలాలని, అప్పుడే నందమూరి తారకరామారావుకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్లం అవుతామన్నారు. బీఆర్ఎస్ ను బొందపెట్టల్సిన బాధ్యత మనమీద ఉందంటూ టీడీపీ కార్యకర్తలకు రేవంత్ రెడ్డి సూచించారు. మరోవైపు సొంత పార్టీ కాంగ్రెస్ ను వదిలి టీడీపీని, ఎన్టీఆర్ ను పొగుడుతూ రేవంత్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజానీకంలో మేధావి వర్గంలో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశమయ్యాయి

# బిడ్డా రేవంత్! మాజోలికొస్తే నీ గద్దె కూలుతుంది జాగ్రత్త

- తెలంగాణలో బీఆర్ఎస్ జెండాగద్దెల్నికూలుస్తామన్న వ్యాఖ్యలతో ఆగ్రహం
- ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావుఘాటు స్పందన
- బీఆర్ఎస్ కేవలం జెండాల మీదో, గద్దెల మీదో ఆధారపడిన పార్టీ కాదు
- కాంగ్రెస్ పార్టీ అవినీతికి, వ్యతిరేకంగా పోరాడే ఎన్టీఆర్ సీఎం అయ్యారు
- బాధ్యతాయుతపదవిలోఉండి హౌలామాటలు మాట్లాడటంమానుకో!
- వ్యక్తిగత విమర్శలతో రాజకీయ వాతావరణం కలుషితంచేస్తున్న సీఎం
- తీవ్రస్థాయిలో విమర్శిస్తున్న ప్రజలు మేధావులు
- ఈరాజకీయవివాదంకేవలం మాటలకే కాకుండా, క్షేత్ర స్థాయిలోఉద్రిక్తత దారి



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ జెండా గద్దెలను తొలగిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చిచ్చు రేపాయి. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావు ఘాటుగా స్పందించారు.బిడ్డా రేవంత్! మా పార్టీ జోలికొస్తే నీ గద్దె కూలుతుంది అంటూ నేరుగా ముఖ్యమంత్రికే హెచ్చరికలు జారీ చేశారు. బీఆర్ఎస్ అనేది కేవలం జెండాలమీదో, గద్దెలమీదో ఆధారపడిన పార్టీ కాదని, అది తెలంగాణ ప్రజల గుండెల్లోఉందనేవిషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరును తప్పుబడుతూ, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇలాంటి 'హౌలా'మాటలుమాట్లాడటం మానుకోవాలని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ నేపథ్యాన్ని ప్రస్తావిస్తూ హరీశ్ రావు విమర్శల దాడిని మరింత పెంచారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి, అరాచకానికి వ్యతిరేకంగా స్వర్గీయ నందమూరితారక రామరావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయడమే ఆయన లక్ష్యమని హరీశ్ రావు గుర్తు చేశారు. ఒకవేళ రేవంత్ రెడ్డికి నిజంగా టీడీపీ సిద్ధాంతాల పై గానీ, ఆ పార్టీపై గానీ ప్రేమ ఉంటే అక్కడే ఉండాల్సిందని, కానీ రాజకీయ స్వార్థం కోసం ఆ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరారని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ ఆశయాలకు విరుద్ధంగా పనిచేస్తున్న రేవంత్, ఇప్పుడు టీడీపీ సిద్ధాంతాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు.ఈ రాజకీయ వివాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా, రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో ఉద్రిక్తతలకు దారితీసేలా కనిపిస్తోంది. తెలంగాణలో తమ ఉనికిని కాపాడుకోవడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తుంటే, ఆ పార్టీని పూర్తిగా నిర్వీర్యం చేయాలని కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలోనే గద్దెల కూల్చివేత అంశం తెరపైకి వచ్చింది. హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, కాంగ్రెస్ నేతలు దీనిని ఎలా తిప్పికొడతారనేది ఆసక్తికరంగా మారింది. ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఇలాంటి వ్యక్తిగత మరియు పార్టీ పరమైన విమర్శలతో రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని సామాన్యులు అభిప్రాయపడుతున్నారు

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన

- ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్ మండలం

ఎల్లకొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన సర్పంచ్ కొండలు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భోజనం అందించే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా విద్యార్థులకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే వెంటనే ఆ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని గ్రామంలోని ప్రతి కుటుంబంలో ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే ఎంతో బాగుంటుందని అదేవిధంగా ప్రైవేట్ పరంగా పాఠశాలలో చదివిస్తే ఫీజులు కట్టలేక కుటుంబ సభ్యులు ఎంతో ఇబ్బందుల గురవుతారని పేర్కొన్నారు . ప్రైవేట్ స్కూళ్లలో చెల్లించే ఫీజులను తన సొంత అవసరాలకు వాడుకుంటే ఎంతో బాగుంటుందని పేర్కొన్నారు ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలను చేర్పించి చదివిపిస్తే ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఎన్నో విధాలుగా బాగుంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ స్కూళ్లలో చదివించే ఫీజులతో పిల్లలపై ఇన్సూరెన్సులు చేయిస్తే ఫ్యూచర్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు విధానం చాలా మంచి శుభ పరిణామం . గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు కావలసిన మంచి భోజనం విద్య వైద్యం ఆరోగ్యపట్ల సిద్ధ తీసుకొని ప్రధానోపాధ్యాయులు పిల్లలకు నేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు రాబోవు కాలంలో రెసిడెన్షియన్లో పరీక్షలు రాస్తే సీటు రావడానికి చాలా అవకాశం ఉంటుందని అందువలనే ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినులు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుంటే బాగుంటుందని ఎల్లకొండ సర్పంచ్ కొండలు యాదవ్ తెలిపారు.కావలసింది మంచి భోజనం ఆరోగ్యం చదువు గవర్నమెంట్ స్కూల్లో బడుగు బలహీన వర్గాల వెనుకబడిన జాతుల్లోని పిల్లలు ఎక్కువగా ఉంటారు ఈ వెనుకబడిన వర్గాలు బాగుపడటానికి చదువు అనే విజ్ఞానం మార్గం ఒక్కటే దానికి మీరు ఈరోజు చేసిన కార్యక్రమం చాల మంచిది గ్రామలలో ఉన్న ప్రతి సర్పంచ్ ఈ విద్యాసంస్థలపై కూడ దృష్టి పెట్టగలరని కోరుకుంటూ

# కులం లోని పేదవారికి సహాయం చేయాలి

- జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం
- నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం
- విద్యా నిధికి రూ లక్షలు చెక్కు
- అందజేసిన మార్కెట్ చైర్మన్
- కొప్పుల వేణారెడ్డి



నీలగిరి వార్త, సూర్యాపేట:-

,రెడ్డి కులం లోని పేదవారికి రెడ్డి సంక్షేమ సంఘం ద్వారా సహాయం చేయాలని, పేద విద్యార్థులు చదువుకోవడానికి, పేదింటి అమ్మాయి వివాహానికి సంఘం అ అండగా వుండాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. అందరు ఐక్యంగా ఉండి రాజకీయాలకతీతంగా రెడ్డి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని వారు తెలిపారు. సోమవారం స్థానిక సీతారామ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంతో పాటు క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సేవ చేసే గుణం రెడ్డిలదని, మనలో అనేక మంది డాక్టర్లు, లాయర్లు ఉన్నారని వారంతా ప్రతి రోజు ఓ గంట పాటు మన వర్గానికి ఉచిత సేవలు అందించాల్సింది విజ్ఞప్తి చేశారు. రెడ్డిలంటే పౌరుషమని, నాయకత్వం, త్యాగగుణమని లీడర్ షిప్ అనేది రెడ్డిలు తయారు చేసుకుందే తప్ప ఎవరో ఇస్తే వచ్చింది కాదన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెడ్డి సంక్షేమ భవన్ ఏర్పాటుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని అందుకు కావాల్సిన మా పూర్తి సహాయ సహ కారాలు అందిస్తామన్నారు. ఈ సంద ర్భంగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పేద విద్యార్థుల చదువు కోసం విద్యానిధికి రూ లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండపల్లి వెంకట్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా చిలుముల సునీల్ రెడ్డి, కోశాధికారిగా మద్ది సైదిరెడ్డి, ఉపాధ్య క్షులుగా తుమ్మ రాంచంద్రారెడ్డి, కొండేటి విజయ్ పాల్ రె డ్డి, కాసర్ల చంద్రారెడ్డి, దండ అరవింద్ రెడ్డి, సహాయ కార్యద ర్శు లుగా గంగ లింగారెడ్డి, చిలు ముల శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల శ్రీధర్రెడ్డి, చిలు ముల సైదిరెడ్డి, కో-ఆర్డినేటర్లుగా దండ వెంకటరెడ్డి, కొణతం వెంకట్రాంరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమం లో మాజి అధ్యక్షులు గోదాల రంగారెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి, పలువురు రెడ్డి కులస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

మద్దిరాల నీలగిరి వార్త జనవరి 20

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది మండల పరిధిలోని పోలుమల్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారుఅరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా పోలుమళ్ళ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి దీనిలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై పెయింటింగ్ పోటీలు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి రోడ్డు భద్రత పట్ల మరింత అవగాహన కల్పించారు ఈ సందర్భంగా తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు మద్దిరాల ఎస్ఐ వీరన్న మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థులు సామాజిక అంశాల పట్ల రోడ్డు నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండి భవిష్యత్తులో నియమాలు పాటించేలా విద్యార్థి దశనుండే అలవాటు చేసుకోవాలని అన్నారు ప్రయాణ సమయంలో రోడ్డుపై జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు తెలపాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉన్నదని కోరారు బహుమతులుగా తల్లిదండ్రులకు హెల్మెట్ అందించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలని కష్టపడి చదువుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ జరీనా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## దేవరకొండ మున్సిపాలిటీలో వడ్డీ లేని రుణాల చెక్కు పంపిణి

దేవరకొండ నీలగిరి వార్త

మహిళలు ఆర్థిక స్వలంబన దిశగా అడుగులు వేయడం కోసం ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళల స్వయం శక్తి కోసం కృషి చేస్తుందని దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి కమీషనర్ వై సుదర్శన్ అన్నారు.దేవరకొండ మున్సిపాలిటీ,నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో మెప్మా పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొత్తం 286 సంఘాలకు 95 లక్షల 50 వేల 842 రూపాయల చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ డి ఓ రమణా రెడ్డి ,మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా కమిషనర్ వై. సుదర్శన్ , మాజీ కౌన్సిలర్ భూదేవి, మునిసిపల్ ఏ ఈ రాజు , టీఎంసీ జగమంతు, టి. ఎల్. ఎఫ్. అధ్యక్షురాలు జాగృతి, ఆర్పీలు,ఓబి మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది పొదుపు సంఘాల మహిళలు పాల్గొనడం జరిగింది.




## ఐ ఎన్ టి యు సి యూనియన్ 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

దేవరకొండ నీలగిరి వార్త

ఐ ఎన్ టి యు సి యూనియన్ 2026 క్యాలెండర్ ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ , ఐ ఎన్ టి యు సి జిల్లా సెక్రెటరీ నిరంజన్ అలీ ఆధ్వర్యంలో సోమవారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి దేశవ్యాప్తంగా ఐ ఎన్ టి యు సి యూనియన్ ముందుంటుందని తెలిపారు. దేవరకొండ డివిజన్లో యూనియన్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నిరంజన్ అలీని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మరోసారి వార్తల్లో సత్యం కంప్యూటర్స్ స్కామ్

- జన్వాడ భూములపై నాంపల్లి ప్రత్యేక కోర్టు విచారణ
- సత్యం రాజుతో పాటు 213 మందికి న్యాయస్థానం నోటీసులు

హైదరాబాద్,జనవరి19 నీలగిరి వార్త

భారతదేశ ఆర్థిక చరిత్రలోనే అతిపెద్ద కార్పొరేట్ మోసాల్లో ఒకటిగా పేరుగాంచిన సత్యం కంప్యూటర్స్ స్కామ్ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ స్కామ్‌కు సంబంధించిన జన్వాడ భూముల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న విలువైన భూములు, ముఖ్యంగా జన్వాడ ప్రాంతంలోని ల్యాండ్స్, సత్యం స్కామ్‌లో భాగంగా అక్రమంగా కొనుగోలు చేశారనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. సత్యం కంప్యూటర్స్ ద్వారా దారి మళ్లించిన నిధులను వినియోగించి ఈ భూములు కొనుగోలు చేశారని ఈడీ దర్యాప్తులో తేలింది. సీబీఐ గతంలో చేసిన విచారణలో కొన్ని అంశాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, హైదరాబాద్ చుట్టుపక్కల వందల ఎకరాల భూముల వివరాలు పూర్తిగా బయటపడలేదని ఈడీ అధికారులు తెలిపారు. జన్వాడ ల్యాండ్స్ వ్యవహారం రాజకీయ, వ్యాపార వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఈ భూముల కొనుగోలు పెద్ద సంచలనం సృష్టించింది.సత్యం కంప్యూటర్ స్కామ్‌లో జన్వాడ భూములపై నాంపల్లి ప్రత్యేక కోర్టు సోమవారం విచారణ చేపట్టింది. జన్వాడ ల్యాండ్ కేసులో సత్యం రాజు, నందిని రాజు, తేజ రాజులతో పాటు 213 మందికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఈడీ అధికారులు కౌంటర్ దాఖలు చేయాలని నాంపల్లి ప్రత్యేక కోర్టు ఆదేశించింది. ఈ కేసులో తాజాగా.. అభినవ్ అనే వ్యక్తి కీలకంగా మారాడు.

## జె.పి నగర్ లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**మియాపూర్ నీలగిరి వార్త**

తెలుగు వారి ఆరాధ్య దైవం, కారణ జన్ముడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, పద్మశ్రీ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని జెపి నగర్ లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావిపాటి వెంకటేశ్వరరావు , జెపి నగర్ అధ్యక్షులు మోహన్ రావు , ఈశ్వర్ , దొప్పలపూడి రవి కృష్ణ , నాయుడు, అప్పారావు, శేషగిరి రావు, మరియు మియాపూర్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలతో కలిసి పాల్గొన్న సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ లు కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.



## మియాపూర్ లో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

- పాల్గొన్న ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , టీం సభ్యులు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

తెలుగు వారి గుండె చప్పుడు, విశ్వవిఖ్యాతనటసార్వభౌముడు, పద్మశ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మియాపూర్ హైటెన్షన్ లైన్ రోడ్ లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి ప్రియతమ నాయకుడు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తో పాటు హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మియాపూర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు ల తో కలిసి పాల్గొన్న సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఎన్టీఆర్ విగ్రహం కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.





## ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఇంజనీర్లకు క్యాలెండర్ డైరీ బహుకరణ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ క్యాలెండర్లను ఇంజనీర్లకు ఐ ఎన్ టి యు సి జిల్లా సెక్రెటరీ నిరంజన్ అలీ ఆధ్వర్యంలో సోమవారం బహూకరించారు. ఈ సందర్భంగా దేవరకొండ డి ఈబాల్య నాయక్ ,దేవరకొండ ఏడి సైదులు, నాంపల్లి ఏడి సాగర్ రెడ్డి , లకు శాలువతో సన్మానించి డైరీ క్యాలెండర్లను అందించారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రెటరీ నిరంజన్ అలీ మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి సమస్యల పోరాటానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డిగ్నిటీ హౌసింగ్ టు బిహెచ్కె నివాసుల సమస్యలపై బలమైన పోరాటం

- జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు,

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

**జనవరి 19, 2026**

నేరేడ్మెట్ లోని అంబేద్కర్ భవన్‌లో డిగ్నిటీ హౌసింగ్ కాలనీల టు బిహెచ్కె జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొత్తగా ఏర్పడిన జేఏసీ కమిటీ సభ్యులు తమను పరిచయం చేసుకుని, బాడీ మెంబర్ల వివరాలను అధికారికంగా ప్రకటించారు. గత నాలుగు నెలలుగా కాలనీల్లో ఉన్న వివిధ సమస్యలపై జరుగుతున్న పోరాటం గురించి వివరంగా తెలియజేశారు. ప్రధానంగా సెవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్ టి పి), లిఫ్ట్ మెయింటెనెన్స్ (ఏఎంసి), డీజీ సెట్లు, 9వ ఫ్లోర్ టెర్రస్ పగుళ్లు వంటి ముఖ్య సమస్యలపై పోరాటం కొనసాగుతోందని తెలిపారు. ఈ అంశాల్లో కొన్ని సానుకూల ఫలితాలు సాధించినప్పటికీ, పూర్తి పరిష్కారం దక్కేవరకు పోరాటం విరమించబోమని జేఏసీ సభ్యులు స్పష్టం చేశారు. అదనంగా, కొన్ని ప్రాంతాల మహిళలు ఉపాధి అవకాశాల కోసం శిక్షణ కార్యక్రమాలు, కుట్టు మిషన్లు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరగా, జేఏసీ సభ్యులు వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో జేఏసీ అధికారిక రిజిస్ట్రేషన్ వివరాలు మరియు సభ్యుల జాబితా విడుదల చేశారు. ప్రెసిడెంట్ పి. సందీప్, వైస్ ప్రెసిడెంట్ విజయ్ బండారి, సెక్రెటరీ జంగిలి శివకుమార్, జాయింట్ సెక్రెటరీ జైపాల్, ట్రెజరర్ శ్రీనివాస్ చారి.

**డైరెక్టర్లుగా:**

వినోద్ కుమార్ (అహ్మద్ గూడా), నీలిమ (గాజులరామారం), లక్ష్మి (కైసర్ నగర్), దుర్గా ప్రసాద్ (బాచుపల్లి), బాల బ్రహ్మచారి (బాచుపల్లి), సోహిల్ (రాంపల్లి), జంగీర్ పాషా (చర్లపల్లి), కుమార్ (అహ్మద్ గూడా), అనిల్ (మురహరిపల్లి), వెంకట్ (మురహరిపల్లి) నియమితులయ్యారు.



**వీరందరికీ నియామక పత్రాలను ఎస్సీ ఆర్ పి ప్రెసిడెంట్ పి.ఎస్. శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.**

త్వరలోనే తదుపరి కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తామని జేఏసీ సభ్యులు మీడియాతో తెలిపారు. డిగ్నిటీ హౌసింగ్ కాలనీల నివాసుల హక్కులు, సౌకర్యాల కోసం ఈ పోరాటం నిరంతరం కొనసాగుతుందని వారు దృఢంగా పేర్కొన్నారు.

## ఆలయంలో మూడు రోజుల పాటు శ్రీ మహాశివరాత్రి ఉత్సవాలు జరపాలని కమిటీ తీర్మానం

- స్వామి వారి దర్శనం కోసం మూడు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని తీర్మానం.
- డొనర్స్ కు ప్రత్యేక పాసులు జారీ చేయాలని కమిటీలో నిర్ణయం

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం లో 101వ మహా శివరాత్రి వేడుకలను ఫిబ్రవరి 14 ,15,16 మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించాలని ఆలయ కమిటీ తీర్మానించింది. ఆదివారం ఆలయంలో జరిగిన కమిటీ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకోవటం జరిగింది. భక్తులకు, దాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మూడు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని కమిటీ సమావేశంలో నిర్ణయించటం జరిగింది. ఈసారి ప్రత్యేకంగా దాతలకు పాసులు జారీ చేసి సరైన గౌరవం ఇవ్వాలని, ఆలయం ఏర్పడి మహా శివరాత్రి నాటికి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆలయ మండపం లో నిర్మిస్తున్న అష్టాదశ శక్తి పీఠాలకు సంబంధించిన అమ్మవారి విగ్రహాల ఏర్పాటు పనులు కొనసాగుతున్న దృశ్యభక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కమిటీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఆలయ రాజ గోపురం ప్రారంభించిన అనంతరం మొదటి మహా శివరాత్రి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్ణయించారు. మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాట్ల కోసం మరియు శక్తిపీఠాల కు సంబంధించిన అమ్మవారి విగ్రహాల ఏర్పాటు కోసం సహకరించాలి అనుకునే భక్తులు, దాతలు తమ వంతు విరాళాలు అందజేసి రసీదు పొందగలరు. వీరికి మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేకంగా స్వామివారి దర్శనం చేయించడమే కాకుండా వేద పండితుల ద్వారా సన్మాన కార్యక్రమం కూడా ఉంటుంది.



## ఎమ్మెల్యే తలకిందులుగా తపస్సు చేసిన కాంగ్రెస్ పార్టీ గెలవదు

- మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి





**తాండూరు,జనవరి 19 నీలగిరివార్త :**

ఎమ్మెల్యే తలకిందులుగా తపస్సు చేసిన కాంగ్రెస్ పార్టీ గెలవదని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విమర్శించారు. సోమవారం పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో తాండూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పరిమళ, సీనియర్ నాయకులు రవీందర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాండూరు ఏంపిటి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె అనుచరులతో పాటు రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ అదేవిధంగా 13 ,15 వ వార్డు కు చెందిన కాంగ్రెస్ నాయకులకు పైలెట్ రోహిత్ రెడ్డి కండువ కప్పి పార్టీలోకిఆహ్వానించారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు మున్సిపల్ ను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తలకిందులుగా తపస్సు చేసిన కాంగ్రెస్ పార్టీ గెలవదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయే మున్సిపాలిటీలలో తాండూరు మొదటి స్థానంలో ఉంటుందన్నారు. మీకు అభ్యర్థులు దొరకక నా లెఫ్ట్, రైట్ ను అడుక్కుంటున్నారని ఆరోపించారు. మీ దొంగ హామీలు, దొంగ గ్యారంటీలతో మోసపోయినట్లు ప్రజలు గ్రహించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా ఎమ్మెల్యే ను నమ్మకండి వాడుకుని వదిలేస్తాడని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ని సమాధి కట్టడానికి తాండూరు ప్రజలు ఫిక్స్ అయ్యారని చెప్పారు. తాండూరుకు మంజూరు అయిన రూ.18 కోట్ల(యూ ఐడి ఎఫ్ ) నిధుల్లో రూ.15 కోట్లు జాతీయ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రుణం కాగా తాండూరు మునిసిపాలిటీ ఈ లోన్ మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.3 కోట్లు మాత్రమే అని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్ కోట్రికే విజయలక్ష్మి, శ్రీనివాస్ చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శోభారాణి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, వార్డ్ ఇంచార్జీ సందీప్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు మంఖాల రాఘవేందర్, వరాల శ్రీనివాస్ రెడ్డి, సంగీత ఠాకూర్, అనురాధ, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి సలీం, నాయకులు బషారత్, యూనిస్ వేరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టు,కవి మోటూరి నారాయణరావుకు కర్ణాటక, తెలుగు రైటర్స్ ఫెడరేషన్ లిటరరీ అవార్డు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి కవి, సీనియర్ జర్నలిస్టు మోటూరి నారాయణరావును కర్ణాటకకు చెందిన సంక్రాంతి లిటరరీ అవార్డ్ వరించింది. కర్ణాటక తెలుగు రైటర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బెంగళూరు లోని ఇండో ఏషియన్ అకాడమీ కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి లిటరరీ అవార్డ్స్ 2026 కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా దక్షిణాది భాషా పండితులు, కవులు,రచయితలు హాజరైన మల్టీ లింగ్వల్ పోయిట్ మీట్ కు కవి మోటూరి నారాయణరావు హాజరయ్యారు.. కె టి ఆర్ ఎఫ్అధ్యక్షులు మాల్యాద్రి నిర్వాహణా సారధ్యంలో బహుభాషా కవి సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, అస్సాం, కర్ణాటక,కేరళ వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కవుల సమక్షంలో. మోటూరి నారాయణరావు లిటరరీ అవార్డ్ 2026 ను అందుకు న్నారు. ఈ సందర్భంగా కవి, సీనియర్ జర్నలిస్టు మోటూరి నారాయణరావును మాట్లాడుతూ.. అజంతా భాషగా అలరారే అందమైన తెలుగు భాష ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాతృభాష అస్థిత్వాన్ని కోల్పోతే తెలుగు ఉనికి ప్రశ్నార్థకమవుతుందని వాపోయారు. పరభాషా వ్యామోహంలో పడి అమ్మ భాషను విడనాడటం మంచిది కాదన్నారు. తెలుగు భాషాభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. తెలుగు భాషాభిమానులను ఒక వేదికపైకి తీసుకువచ్చి సాహిత్యాభ్యున్నతికి కృషి చేస్తున్న కర్ణాటక తెలుగు రైటర్స్ ఫెడరేషన్ సేవలను కొనియాడారు. సంక్రాంతి లిటరరీ అవార్డ్ అందించిన కార్య నిర్వాహక బృందానికి తెలుగు వెలుగు సాహిత్య వేదిక తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



# ఓటమిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఇండ్ల పై దాడులు

- మాధవరం గ్రామంలో బీఆర్ఎస్ 3వవార్డు మెంబర్ గడ్డివాము దగ్ధం
- దగ్ధమైన గడ్డివామును పరిశీలించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ .

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 19**

మునగాల:మండలం మాధవరం గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడవ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మున్నా లింగయ్య పోటీ చేసి ఘన విజయం సాధించడంతో పాటు, గ్రామసర్పంచ్ స్థానం కూడా బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది.ఇటీవల లింగయ్య తమపశువుల కోసం సేకరించుకున్న గడ్డివామును ప్రత్యర్థులు రెండు రోజుల క్రితం పెట్రోల్ పోసి దగ్ధం చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన దగ్ధమైన గడ్డివామును కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పరిశీలించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లా డుతూ, నియోజకవర్గశీలోని మెజార్టీ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందడంతో జీర్ణించుకోలేని ప్రత్యర్థులు అప్పటి నుంచి గ్రామాలలో పలు రకాల కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకులు సుంకరి అజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మునగాల మండల అధ్యక్షులు తొగరు రమేష్,మునగాల మాజీసొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ,మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్,బిఆర్ఎస్ పార్టీ మండ ప్రధాన కార్యదర్శి ఎలకవెంకటరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండలఅధ్యక్షులు కోదాటి అరుణ ప్రదీప్, గ్రామ సర్పంచ్ ఆరే సురేందర్ రెడ్డి, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# హజ్రత్ సయ్యద్ సులేమాన్ షావాలి( చిన్న దర్గా ) గంధం ఉర్సు ఉత్సవాలకు రంగం సిద్ధం

- దేవరకొండ చిన్న దర్గా లో ఈనెల 22న గంధం 23న ఉరుసు

**దేవరకొండ నీలగిరి వార్త**

ఊరిస్తే షరీఫ్ హజ్రత్ సయ్యద్ సులేమాన్ షాఖద్రి రహమతుల్లా అలై చిన్న దర్గా గంధం ఈనెల 22 న సాయంత్రం ఐదు గంటలకు దేవరకొండ మునిసిపల్ కార్యాలయం నుండి వంటపై గంధం తీయబడునని దర్గ ముతావలీలు పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరవుతున్నట్లు తెలిపారు. 23 శుక్రవారం దర్గా ఆవరణలో దీపారాధన గంధం ఉర్సు ఉత్సాహం నిర్వహించినట్లు వారు తెలిపారు. గంధం ఉర్సు లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.



# వికాస తరంగిణి మహిళా ఆరోగ్య వికాస్ సేవలు అభినందనీయం సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

- మహిళా వికాస తరంగణి ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 19**

మునగాల:మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామంలో. శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులతో కోదాడ మహిళా వికాస్ ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి మహిళలకు ముఖ్యమైన ఆరోగ్య సమస్యలు గర్భాశయ ముఖ ద్వారా మరియు రొమ్ము పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామానికి చెందిన సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వికాస తరంగణి. వారు ప్రత్యేక ప్రార్ధనలు చేసి. తదుపరి. నరసింహపురం గ్రామంతో పాటు. ఆకుపాముల, కోదండ రామాపురం,రామాపురం ( కె ) సర్పంచులు.వేమూరి సత్యనారాయణ విలాస కవి. వసుంధర రమేష్ రాజు. బొబ్బిలి లావణ్య వెంకటరెడ్డి వేమూరి సతీష్ లతో పాటు.వికాస తరంగిణి కార్యకర్తలతో కలిసి.మహిళ ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ,ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో వికాస తరంగిణి కోదాడ శాఖ అనుబంధ మహిళా ఆరోగ్య వికాస్ ద్వారా. ఇలా మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం వారికి తగు సూచనలు సలహాలు. ఇచ్చి వారికి అవసరమైన మందులు ఇవ్వడం, ఎంతో అభినందనీయమని.కుటుంబంలోమహిళఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని.వారు బాగుంటేనే గ్రామం రాష్ట్రం,దేశం బాగుంటాయని.ప్రతిమహిళ ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా పని చేస్తామని. ఆర్థికంగా వెనుకబడిన. కుటుంబాలకు ముందస్తుగా ఇలాంటి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి. అండగా నిలవడం. ఎంతో సంతోషమని అన్నారు , ఈకార్యక్రమంలో సుమారుగా 150 మందికి పైగా మహిళలు.ఈవైద్య పరీక్షలు చేయించుకొని. అవసరమైన మందులను ఉచితంగా పొందారు, ఈకార్యక్రమంలో గ్రామఉపసర్పంచి రెడ్డబోయిన ప్రశాంత్,పాలకవర్గ సభ్యులు. పంచాయతీకార్యదర్శి వెంకటేశ్వర్లు. వికాస తరంగిణి చీప్ కోఆర్డినేటర్. కోదాటి గురవయ్య, డాక్టర్లు మాధవి,రసజ్ఞరెడ్డి, మహిళకార్యకర్త గుండా లక్ష్మి, నాగమణి, సుశీల, పుష్పావతి, కోటేశ్వరరావు, చంద్రయ్య,ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై శేషాచార్యులు.గ్రామపంచాయతీ సిబ్బంది.గ్రామపెద్దలు యువకులు పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.





# దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాలు పరిశీలన

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎన్నికల నోటిఫికేషన్ రానున్నడంతో మునిసిపల్ కార్యాలయం నందు 2వ మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ రమణా రెడ్డి నామినేషన్ కేంద్రాలను పరిశీలించడం జరిగింది. ఎన్నికలకు సంబందించిన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. వీరి వెంట అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ రాజు, రెవిన్యూ ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి, మునిసిపల్ మేనేజర్ అర్చన, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# నేడే ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని జయప్రదం చేయండి

**మద్దిరాల నీలగిరి వార్త జనవరి 20**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రంలో అభినవ అంబేద్కర్ మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం మద్దిరాల మండలంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ కర్ల రాజేష్ లాకప్ డెత్ ను నిరసిస్తూ తుంగతుర్తి నియోజకవర్గం లో జరుగు కార్యచరణను విజయవంతం చేయడానికి ఈరోజు ఉదయం 11 గంటలకు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నియోజకవర్గ స్థాయి సమావేశం జరుగును కావున నియోజకవర్గం లోని ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పాల్వాయి బాలయ్య మాదిగ రాంపాక సత్తయ్య మాదిగ నూతనకల్ మండల అధ్యక్షులు గంగాధరి లక్ష్మీకాంత్ మాదిగ అధికార ప్రతినిధి మాదాసు దయాకర్ మాదిగ మద్దిరాల మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇమ్మడి నాగయ్య మాదిగ కిన్నెర వెంకన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు క్రీడా దుస్తులు, నోట్ బుక్స్ అందించడం అభినందనీయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం 10వ వార్డు కుప్పిరెడ్డి గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో 10 వ వార్డు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి మల్లేష్ సోమమ్మ మనవడు విశ్రుద్ రాదే నందన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.ప్రతి గ్రామంలో ఎందరో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నవాళ్లు ఈరోజు అమెరికా, లండన్, కెనడాలో స్థిరపడిన వాళ్లు ఉన్నారని అలాంటివాళ్లు ఈ విధంగా ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుందని తెలిపారు. అనంతరం పాఠశాలకు కావలసిన ఆట వస్తువులను, పిల్లలు చదువుకోవడానికి చాట్స్ పందిరి మల్లేశ్ అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, చింతమల్ల రమేష్, పంతంగి దశరథ, చింత వెంకన్న, కనుకు వెంకన్న, ఆదిమల్ల కృష్ణ, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గంగా లింగారెడ్డి, హెడ్ మాస్టర్ హైమవతి, ఉపాధ్యాయులు నిర్మల, జయశ్రీ, ఆరోగ్యమ్మ, విజయ్, నరేందర్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ యాదవ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 19**

మునగాల:మండల పరిధిలోనిసీతానగరం గ్రామపంచాయతీ పరిధిలోనీ సీతానగరం తండా నుండి సుమారు 50 మంది వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి కోదాడ మాజీ ఎమ్మెల్యే బోల్లం మల్లయ్య యాదవ్ గారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్,మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు.ముఖ్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలను కొనసాగిస్తలేదని, కాంగ్రెస్ పార్టీకి ప్రజా సమస్యల పరిష్కారం కంటే వారికొచ్చే కమీషన్ల మీదనే ఎక్కువగా దృష్టిపెడుతున్నారని పేర్కొన్నారు.గతంలో ఈ ప్రాంతంలో బీడు భూములు ఎక్కువగా కనిపించేవని కానీ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ ప్రాంతానికి నీళ్లు తెచ్చి సస్యశ్యామలం చేశారని, మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ పాలన రాగానే మళ్లీ పాత రోజులే కనిపిస్తున్నాయని తెలిపారు.అందుకే పాలన చేసే వారికి ప్రజల పట్ల ప్రేమ ఉండాలని కేసీఆర్ గారికి అలాంటి ప్రేమ ఉందీ కాబట్టే ఎవరు అడగకున్నా ప్రజలకు అవసరమయ్యే ప్రతిపని చేశారని కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి కి అలాంటిదేది పట్టింపులు లేవని అందుకే రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో ఇలా తయారయ్యిందని అన్నారు.రాష్టానికి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బీర్ఎస్ పార్టీనీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకులు సుంకరి అజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మునగాల మండల అధ్యక్షులు తొగరు రమేష్, మునగాల మాజీసొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి కోలా ఉపేందర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# బి ఆర్ఎస్ దిమ్మెలు కూల్చాలన్న వ్యాఖ్యలు సరైనది కాదు

**దేవరకొండ నీలగిరి వార్త**



తెలంగాణలో బిఆర్ ఎస్ దిమ్మెలు కూల్చాలన్న సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వాఖ్యలు సీఎం స్థాయికి తగదని రేవంత్ వ్యాఖ్యలు సీఎం స్థాయికి తగదని బిఆర్ఎస్ కొండమల్లేపల్లి పట్టణ యూత్ ప్రెసిడెంట్ ముడిగ శేఖర్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్టంలో బిఆర్ఎస్ గద్దెలను కులగొట్టాలని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం సీఎం స్థాయి కి తగదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ బిఆర్ ఎస్ దిమ్మెలను కూలగొట్టగలవేమో గాని ప్రజల గుండెల్లో ఉన్న గులాబీ జేండాను చెరుపలేవని హితవు పలికారు. చంద్రబాబుకు మీకు మధ్య సంబంధం మీ మాటల్లోనే అర్ధం అయినదని, సీఎం రేవంత్ రెడ్డి వ్యవహార తీరును కేసీఆర్ పట్ల బీఆర్ఎస్ పార్టీ మీద చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గమనిస్తుందని పేర్కొన్నారు.

# ప్రజావాణి అర్జీలను పెండింగ్లో ఉంచొద్దు తహశీల్దార్

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అధికారులు ప్రాధాన్యత క్రమంలో, త్వరితగతిన పరిష్కరించాలని నేలకొండపల్లి తహశీల్దార్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. వివిధ సమస్యలపై ఆశతో వచ్చే బాధితుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు...



# వ్యవసాయ యాంత్రీకరణ కొరకు దరఖాస్తు సమర్పించాలి : మండల వ్యవసాయ అధికారి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద నేలకొండపల్లి మండలానికి గాను రోటవేటర్ (9), గడ్డిచుట్టే యంత్రం (స్ట్రా బేలర్) (1), మొక్కజొన్న వొలిచే యంత్రం (మేజ్ షెల్లర్ ) (1) సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 20 నుండి 22 వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది.కావున ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో (రైతు వేదిక) అప్లికేషన్లు సమర్పించగలరు. చిన్న, సన్నకారు ,ఎస్సీ, ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద ఇవ్వబడును. కావున ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్కు జిరాక్స్, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (=జ) - వ్యవసాయ అవసరాల నిమిత్తం జారీచేయబడినది.అర్హత: ఎకరం పైబడి ఉన్న రైతులు,రైతు యొక్క రెండు పాస్ ఫోటో ల తో పూర్తి వివరాలను స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి కి సంప్రదించగలరు.

# వున్నం బ్రహ్మయ్య ని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామంలో వున్నం బ్రహ్మయ్య మాతృమూర్తి దశదిన కర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం దీ=ూ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలి యజేశారు.



# పాల శీతలీకరణ కేంద్రం శంకుస్థాపన చేసిన

- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం నడికూడ మండల కేంద్రంలో నిర్మిస్తున్న పాల శీతలీకరణ కేంద్రం (దీవీజ) భవనమునకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం,మహిళల కోసం మహిళలతో ఏర్పడినది ఈ పరకాల ఇందిరా మహిళా డైరీ అని అన్నారు.ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో, రాజకీయాలకు అతీతంగా పరకాల డైరీనీ అభివృద్ధి చేసుకుందాం అని,ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఇది కేవలం ఒక ఆర్థికపరమైన వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని,ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గ ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.



# మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే

- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం.- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మహిళలల ఆర్థికాభివృద్ధికి, వారి ఉన్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఇందిరమ్మ చీరలు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మున్సిపాలిటీ పరిధిలోని మహిళలకు ఇందిరమ్మ చీరలను వడ్డీ లేని రుణాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. పట్టణ కేంద్రంలోని 103 సంఘాలకు 33లక్షల 93వెల 925 రూ వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నామన్నారు.కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమన్నారు. పరకాల మహిళా డైరీ ఏర్పాటు మహిళలపై పూర్తి నమ్మకంతో ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి మహిళా భాగస్వామ్యం కావాలని కోరారు.రేవంత్ అన్న నాయకత్వంలో మహిళా సంక్షేమానికి



అధిక ప్రాధాన్యత ఇస్తున్నా మన్నారు. ఎలాంటి విమర్శలకు ఆస్కారం లేకుండా, తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా అందచేయాలని అధికారులకు సూచించారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.

# కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సన్మానించిన

- మైనార్టీ నాయకులు

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.**

కరాటే లో అత్యుత్తమ ప్రతిభ చూపిన గురుకుల విద్యార్థిని సన్మానించిన. మైనారిటీ పెద్దలు హన్మకొండ హంటర్ రోడ్డు లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాల హనుమకొండ బాలికలు -1 లో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ బై.పి.సి. విద్యార్థిని మొహమ్మద్ ఆసియా తమిళనాడు రాష్ట్రం చెన్నైలో జరిగిన లైవ్ కరాటే ఈవెంట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సాధించింది. అలాగే 23 నవంబర్ 2025న సికింద్రాబాద్లో జరిగిన లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ను, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ గెలుచు కున్నది. వాటితోపాటు కరాటేలో 200కి పైగా బంగారు పతకాలు, 30కి పైగా వెండి పతకాలు, 15కి పైగా కాంస్య పతకాలు సాధించినదిఈ సందర్భంగామహ్మద్ అజారుద్దీన్మైనారిటీ సంక్షేమం, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రిఎండి ఫహీమ్ ఖురేషి,తెలంగాణ మైనారిటీల గురుకుల విద్యా సంస్థల సొసైటీ టీజీఎంరెయిస్ అధ్యక్షులు.బి. షఫీయుల్లా ఐఎఫ్ఎస్, తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ తెలంగాణ మైనారిటీల గురుకుల విద్యా సంస్థల సొసైటీ (టీజీఎంరెయిస్ కార్యదర్శి.

**జుబేదా బేగంఉప కార్యదర్శి టీజీఎంరెయిస్**

మహ్మద్ దిలావర్ అలీతెలంగాణ రాష్ట్ర మైనారిటీల గురుకుల విద్యా సంస్థల సొసైటీ ( టిజిఎంఆర్ఈఐ ఎస్) సంయుక్త



కార్యదర్శి.విద్యార్థిని ప్రశంసించి తెలంగాణ సచివాలయంలో సన్మానించడం జరిగింది. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఉత్తమమైన విద్యతోపాటు దేశం గర్వించదగ్గ క్రీడాకారులను అందిస్తున్నామని. ప్రైవేటు విద్యకు దీటుగా నిష్ణాతులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పూర్తిస్థాయి ఉచిత విద్యను అందిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ టెమ్రీస్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నీరజ రెడ్డి, ఆయేషా సిద్ధిక ఉర్దూ జూనియర్ లెక్చరర్ విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మద్యంపై మారని ప్రభుత్వ తీరు

- సిపిఐ నాయకులు కె. నారాయణ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 19:**

మద్యం అమ్మకాలను ఆదాయ వనరులుగా చూస్తూ ప్రజలను దోచుకుంటున్నారని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డా॥ కె. నారాయణ తెలిపారు. సోమవారం ఖమ్మంలో వైన్ షాపులను ఆయన సందర్శించారు. ప్రభుత్వాలు మారిన లిక్కర్ పాలసీలో మాత్రం మార్పులు రావడం లేదన్నారు. గత ప్రభుత్వాల కంటే లిక్కర్ ద్వారా ప్రస్తుత ప్రభుత్వాలు మరింత ఆదాయాన్ని సంపాదించాలని ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన బెల్ట్ పులను -ఎత్తివేస్తామని హామీలు ఇచ్చి ఇప్పుడు ఆ హామీని మరిచి పోయారని నారాయణ తెలిపారు. లక్ష రూపాయల డిపాజిట్ సొమ్మును ఈ ప్రభుత్వం పెంచిందని బెల్ట్ షాపులను కూడా ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. బార్ షాపుల వద్ద మద్యం వ్యాపారాలను పెంచుకునేందుకు ప్రత్యేక దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారని మద్యం దుకాణాల పక్కనే బార్లను తలపించే రీతిలో సిట్టింగ్లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన తెలిపారు. కుటుంబాలు ఛిద్రమవుతున్న పాలకులకు పట్టడం లేదని -ఆయన తెలిపారు. మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకునే పద్ధతిని ప్రభుత్వాలు విడనాడాలని నారాయణ డిమాండ్ చేశారు. మద్యాన్ని కూడా అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియులను దోచుకుంటున్నారన్నారు. మద్యం దుకాణాల్లో విక్రయించాల్సిన మద్యాన్ని



బెల్ట్ షాపుల్లో ఉంచి ఎంఆర్పి కంటే అధిక ధరకు విక్రయిస్తున్నారని ఒక్కో బాటిల్పై రూ. 25ల నుంచి రూ. 50ల వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నారాయణ వెంట సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, రావి శివరామకృష్ణ, సిపిఐ నాయకులు మడుపల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి

- ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి

**ఖమ్మం రూరల్, నీలగిరి వార్త జనవరి 19:**

రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని ఖమ్మం రూరల్ ఏసీపి తిరుపతిరెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన'అరైవ్ అలైవ్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఖమ్మం రూరల్ మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. పది రోజుల ప్రణాళికతో కార్యాచరణ ఈ అవగాహన కార్యక్రమాన్ని ఒకటి రెండు రోజులకు పరిమితం చేయకుండా, పది రోజులపాటు నిరంతరంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు, యువకులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యార్థులతో సమావేశాలు నిర్వహిస్తూ, రోడ్డు భద్రత నిబంధనలు, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించామని చెప్పారు. భవిష్యత్తులో వాహనాలు నడిపే వారే ఈ యువత కావడంతో, ఇప్పుడే అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటూనే, అవగాహన ద్వారా మార్పు తీసుకురావాలని పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే జైలు శిక్ష, జరిమానాలు తప్పవని, ప్రాణాలకు విలువ కట్టలేమని ప్రజలు గ్రహించాలని ఆయన అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులతో, గాయపడిన బాధితులతో నేరుగా మాట్లాడుతున్నామని తెలిపారు. వారి అనుభవాలు, బాధలు వింటే ఎవరి హృదయమైనా కదిలిపోతుందని, ఇది ప్రజల్లో ఆలోచన మార్పుకు దోహదపడుతుందని చెప్పారు. ఈ ప్రత్యక్ష సంభాషణల ద్వారా ప్రజల్లో బాధ్యత భావం పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల భాగస్వామ్యంతోనే విజయం ఈ కార్యక్రమంలో పోలీసులు మాత్రమే కాకుండా మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, డ్రైవర్లు, రైతులు, వ్యాపారులు, మత పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు అందరూ భాగస్వాములుగా ఉండాలని కోరారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలి ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు.

# రేపటితో ముగియనున్న టీజీసెట్ ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు

## - పి.పి.ఎల్ రాష్ట్రఉపాధ్యక్షులు పప్పుల రమణ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 19:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి ప్రవేశాలతో పాటు 6,7,8,9 తరగతుల బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కి దరఖాస్తు ఈనెల 21తో ముగియనుందని, టిజిసెట్ చీఫ్ కన్వీనర్, సాంఘీక సంక్షేమ గురుకులాల కార్యదర్శి కృష్ణఆదిత్య ప్రకటించారని, ప్రోగ్రెసివ్ పేరెంట్స్ లీగ్ (పి.పి.ఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల. రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గురుకులల్లోని వసతి, సదుపాయాలు, సుదీర్ఘ అనుభవం గల ఉపాధ్యాయులచే ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందించుటయే కాక విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి ఆసక్తివున్న రంగంలో శిక్షణ ఇప్పించి వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, నేడు గురుకులాల్లోని విద్యార్థులే రాష్ట్ర,దేశ క్రీడల్లో అత్యుత్తమంగా రాణిస్తున్నారని అంతేకాక కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలల్లో అత్యధిక సీట్లు సాధించడమే కాక దేశంలోనే ప్రతిష్టాత్మకమైన అజీమ్ ప్రేమజీ, డిల్లీ, అశోక మరియు సెంట్రల్ యూనివర్సిటీ లలో సీట్లు సాధించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22 న అన్ని జిల్లాల్లో జరుగుతుందని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, పాస్ ఫోటో, ఆధార్ నెంబర్ లతో ఆన్లైన్ చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామీణ పేద విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్ కు బాటలువేయాలని కోరారు.



# భూకబ్జాదారులనుండి కాపాడాలని నిరుపేదల వేడుకోలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

అసలే నిరుపేదలు కష్టపడి రూపాయి రూపాయి పోగుచేసి ఇంటికోసం ఎను మామల గ్రామంలో సర్వే నెంబర్ 156దీ/1లో భూమి కొనుకున్నారు. రాత్రికి రాత్రి భూకబ్జాదారులు తమ స్థలాన్ని రాజకీయ అండదండలతో ఆక్రమించుకొని తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులు సాంబయ్య వినోద ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకు బాధితుల కధనం ప్రకారంగ్రేటర్ వరంగల్ పరిధిలోని ఎనుమాముల గ్రామ పరిధిలోని 156దీ/1 సర్వే నెంబరు లోని ఎకరం 32 గుంటల భూమిని 30 ప్లాట్లుగా బాధితులు కొనుక్కుని ఇంటి నిర్మాణం చేసి నివాసం ఉంటున్నారు. కొందరు భూకబ్జాదారులు ఇటీవల కొందరు భకాబ్జాదారులు తమ ఇండ్లను కూల్చి భూమి ఆక్రమించుకొని భయభ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని తెలుపుతూ సోమవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాధితులు పల్లంరాజు గౌడ చందా కుమారస్వామి, యుగంధర్, సదయ్య,రమాదేవి, రఘుపతి,కళ్యాణి,రఘు,తక్కల రాములు,సాంబయ్యలు మాట్లాడుతూ అక్రమంగా తమ భూమిని ఆక్రమించుకున్న భూకబ్జాదారులనుండి న్యాయం జరిగేలా ప్రభుత్వం పెద్దలు, అధికారులు సహాయ సహకారాలు అందించాలని వారు వేడుకున్నారు.



# లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రణాళికలు



- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క- ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 74 వేల 163 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం
- పేదల సంక్షేమానికి 47 వేల 710 కోట్లు ఖర్చు- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

**ఖమ్మం (చింతకాని), నీలగిరి వార్త ప్రతినిధి జనవరి -19:**

ఖమ్మం జిల్లాలో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క సోమవారం చింతకాని మండలం వందనం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. 2500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టిన కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు, వందనం గ్రామంలో ఎస్సి కాలనీలో కోటి 85 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల పనులకు, ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి వందనం పుట్టకోట జెడ్పీ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కొదుమూరు - వందనం లిఫ్ట్ పనులు గతంలో పూర్తి చేసి 2500 ఎకరాలకు 2013 ప్రాంతంలో సాగు నీరు అందించామని అన్నారు. చింతకాని మండలం చుట్టు నాగార్జున సాగర్ నీళ్ళు ఉన్నప్పటికి కొదుమూరు, వందనం రైతులు సాగు నీరు అందక ఇబ్బందులు పడ్డారని, వీరి ఆవేదన పరిశీలించి 2009 లో ఇచ్చిన మాట ప్రకారం అప్పట్లో మొదటి విడత లిఫ్ట్ పూర్తి చేశామని అన్నారు. కొదుమూరు వందనం లిఫ్ట్ కారణంగా ఎండాకాలంలో కూడా నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరో 2,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం లిఫ్ట్ రెండవ ఫేజ్ కు శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట గత పాలకులు పేద ప్రజలను మోసం చేశారని, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాద యాత్రలో ప్రతి గ్రామంలో ప్రజలు ఇండ్ల కోసం తాపత్రయం పడటం గమనించి అధికారంలోకి రాగానే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో మంజూరు చేసామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. జిల్లాలో 2 లక్షల 79 వేల ఎకరాల ఆయకట్టు ఉమ్మడి రాష్ట్రంలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం నేడు మరో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధించేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. మున్నేరు పాలేరు లింకు కెనాల్ ద్వారా లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, జవహర్ లిఫ్ట్ క్రింద 33 వేల 25 ఎకరాలు, రాజీవ్ ఫీడర్ కెనాల్ ద్వారా 23 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, కొదుమూరు వందనం లిఫ్ట్ ద్వారా 2500 ఎకరాలు, మంచుకొండ లిఫ్ట్ ద్వారా 2412 ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించే పనులు చేపట్టామని అన్నారు. నేడు రైతులకు మేలు చేసేందుకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు, వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంపై గత 2 సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం 74 వేల 163 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత ఫించన్, వడ్డీ లేని రుణాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి, సన్న బియ్యం వంటి వివిధ సంక్షేమ పథకాలకు 47 వేల 710 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థులు చదువుకోవాలని 100 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, మధిర లో 25 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, రాబోయే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మధిర అసెంబ్లీ 5 మండలాల పరిధిలో కట్టలేరు, మున్నేరు, వైరా నది జలాలు వృధాగా పోకుండా ఆనకట్టలు కట్టిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రజల స్థితిగతులు మెరుగవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మహిళలకు 5 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందజేస్తున్నదని అన్నారు. మహిళలు ఆత్మగౌరవంతో ఉండే విధంగా ఇందిరమ్మ చీరలను ప్రత్యేకంగా డిజైన్ చేయించి ఇంటింటికీ పంపిణీ చేశామని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా ప్రతి సభ్యుడికి ఉచితంగా నెలకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఎటువంటి రాబందులు, గద్దలు ప్రజా సొమ్ము కాజేయకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 35 కోట్ల వ్యయంతో కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని, ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల 2500 ఎకరాల ఆయకట్టుకు అదనంగా సాగునీరు అందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టును అతి తక్కువ కరెంటు ఖర్చుతో గ్రావిటీ ద్వారా అధికంగా పొలాలకు సాగునీరు అందేలా డిజైన్ చేశామని, ఈ ప్రాజెక్టు కొదుమూరు గ్రామ రైతులకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. కొదుమూరు వందనం ఎత్తిపోతల పథకం రెండవ విడత పనులు త్వరగా పూర్తయ్యే విధంగా ఇరిగేషన్ అధికారులు మానిటరింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా పెద్ద ఎత్తున ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఇరిగేషన్ ఈఎన్సి రమేష్, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, సిపిఓ ఏ శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి నవీన్ బాబు, జిల్లా మైనారిటీ అధికారి ముజాహిద్, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పశువుల అక్రమ రవాణా దారుల అరెస్ట్

**అన్నపరెడ్డిపల్లి, జనవరి 19, నీలగిరి వార్త న్యూస్:-**

ఉదయం 09:00 గంటల సమయంలో అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నపురెడ్డిపల్లి గ్రామం వెంకటాపురం క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, 06 లేగ ఆవు దూడలను అక్రమంగా రవాణా చేస్తూ కబేళాలకు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అన్నపురెడ్డిపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు,వారి వద్ద నుండి ఒక అశోక్ లేలాండ్ మినీ ట్రక్‌ను స్వాధీనం చేసుకున్నారు,విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, ఈ ఇద్దరు వ్యక్తులు అన్నపురెడ్డిపల్లి మండలంలోని పరిసర గ్రామాలలో రైతుల వద్ద నుండి లేగ ఆవు దూడలను తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరువూరు సంత ద్వారా హైదరాబాద్‌లోని కబేళాలకు సంబంధించిన వ్యాపారులకు అధిక ధరలకు విక్రయించేందుకు అశోక్ లేలాండ్ మినీ ట్రక్‌లో అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిసింది,ఈ నేపథ్యంలో, వెంకటాపురం క్రాస్ రోడ్ వద్ద వాహనాన్ని అడ్డగించి, ఇద్దరు వ్యక్తులను మరియు వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.





# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాల్సిందే

- ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె
- పోరాడి సాధించిన హక్కులను హరించి వేస్తున్న మోడీ
- ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్జిత్ కౌర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 19:**

మోడీ ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చించకుండా పార్లమెంటులో ఎటువంటి ఆమోదం పొందకుండానే నాలుగు లేబర్ కోడ్లు అమల్లోకి తెచ్చిందని వాటిని రద్దు చేయాల్సిందేనని ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్జిత్ కౌర్ తెలిపారు. 44 కార్మిక చట్టాల స్థానే నాలుగు లేబర్ కోడ్లను కార్మిక సంఘాలతో చర్చించకుండా తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 10 జాతీయ కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న చారిత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని ఆమె తెలిపారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మోడీ సర్కార్ ప్రజలను, కార్మిక సంఘాలను చివరకు పార్లమెంటును కూడా గౌరవించే పరిస్థితిలో లేదన్నారు. మోడీ ప్రభుత్వానికి కేవలం ఇద్దరు మాత్రమే కనిపిస్తున్నారని అందులో ఒకరు అదానీ, మరొకరు అంబానీ అన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ సంస్థలకు మేలు చేయాలని మోడీ సర్కార్ భావిస్తుందన్నారు. భారత దేశంలో రాజ్యాంగం స్థానే కార్పొరేట్ వ్యవస్థను తీసుకు రావాలని మోడీ సర్కార్ ప్రయత్నిస్తుందని అమర్జిత్ ఆరోపించారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఈ నాలుగు లేబర్కోడ్స్ అమలైతే కార్మికులు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆమె తెలిపారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కరువవుతుందని, సోషల్ సెక్యూరిటీ ఉండదని, పెన్షన్, గ్రాడ్యూటిటి ఉండవని ఆమె తెలిపారు. ప్రభుత్వం అబద్దాలు చెబుతుందని గతంలో ఉన్న చట్టాల ద్వారా వచ్చిన హక్కులను ఈ నాలుగు లేబర్ కోడ్స్ హరించివేస్తున్నాయన్నారు. ఇప్పటికే కార్మికులకు యాజమాన్యాలు సరైన భద్రత కల్పించడం లేదని వృత్తిలో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన పరిహారం అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బ్రిటిష్ పాలనలో సైతం కార్మిక సంఘాలు పోరాడి హక్కులు సాధించుకున్నాయని బ్రిటిష్ పాలన కంటే మోడీ పాలన మరింత ఇబ్బంది కరంగా మారిందన్నారు. పని గంటల కాలాన్ని పెంచేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఇప్పుడు అదనపు పనికి అదనపు వేతనమని చెబుతున్న అది అమలు జరగడం లేదన్నారు. లేబర్ కోడ్స్ విషయంలో నలుగురు కేంద్ర మంత్రులు మారారని కేంద్ర కార్మిక మంత్రి డావ మన్సుఖ్ మండవియా చివరి లేబర్ కోడ్ను తీసుకు వచ్చారన్నారు. కరోనా సమయంలో వలస కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆమె తెలిపారు. లేబర్ కోడ్ను భారతదేశంలో యావత్ విపక్షం వ్యతిరేకించిందని అయినా మోడీ ప్రభుత్వం అమలుకు పూనుకుందన్నారు. భారత కార్మిక చట్టాలు ఒకప్పుడు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాం శమయ్యాయని కౌర్ తెలిపారు. 1920లో ఏర్పాటైన ఏఐటియుసి స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించిందని లాలాలజపతిరాయ్, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, వివి గిరి లాంటి వారు ఏఐటియుసికి అధ్యక్షులుగా పనిచేశారని భారతదేశంలో ఏర్పాటైన తొలి కార్మిక సంఘం ఏఐటియుసి మాత్రమేనన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి సాధించిన హక్కులను హరించి వేస్తున్నారని ఆమె తెలిపారు. కార్మికుల హక్కుల గురించి ప్రశ్నిస్తే విధి రాతను బట్టి జీవితం నిర్ణయించబడుతుందని మనస్మృతిని గుర్తు చేస్తున్నారని ఆమె తెలిపారు. భవిష్యత్తులో ఐక్యంగా పోరాడాలని ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మె సందర్భంగా అన్ని సంఘాలు ఐక్యంగా బంద్కు పిలుపునిచ్చాయని తెలిపారు. రైతు సంఘాలు, ఎల్బసి, బ్యాంకింగ్, రైల్వేతో పాటు అసంఘటిత రంగ కార్మికులు సైతం సార్వత్రిక సమ్మెకు మద్దతుగా నిలుస్తున్నారని ఆమె తెలిపారు. నాలుగు లేబర్ కోడ్స్పై సభలు, సమావేశాలు, ఆందోళనల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అమర్జిత్ కౌర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు ఎండి యూసుఫ్, ఏఐటియుసి నాయకులు శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, సిహెచ్ సీతామహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 19:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జనవరి 26 నాడు కలెక్టర్ సందేశం తయారి నిమిత్తం ప్రతి శాఖ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివరాలు క్లుప్తంగా అందించాలని అన్నారు. ఏన్కూరు మండలానికి చెందిన మంగిలాల్ ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ నియమాలకు వ్యతిరేకంగా నడుస్తుందని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు సమర్పించగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## కఠినమైన ఖాకీ డ్రస్సు వెనుక వెన్నలాంటి మనసు

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త**

క్రైమ్ జరిగితే కఠినంగా వ్యవహరించడమే కాదు తండ్రిలాంటి మనసు కూడా ఉందని నిరూపించారు నెక్కొండ ఎస్సై మహేందర్ తల్లిదండ్రులను కోల్పోయి నిలువ నీడలేని ఇద్దరు బాలికలకు సొంత డబ్బులతో ఇల్లు కట్టించేందుకు ముందుకు వచ్చారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కొర్పోలు గ్రామంలో ఆరు నెలల క్రితం తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు బాలికలకు తానున్నానంటూ అండగా నిలిచారు నెక్కొండ సబ్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ . పిల్లల దైన్య స్థితిని న్యూస్ పేపర్ ద్వారా తెలుసుకొని వారికి సొంత డబ్బులతో రెండు రూములు కట్టించేందుకు ముగ్గు పోశారు.







## లక్ష్యం పెద్దదైతేనే ఉన్నత ఫలితాలు - డీఈవో చైతన్య జైని

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకున్నప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) చైతన్య జైని అన్నారు. సోమవారం మండలంలోని పదో తరగతి విద్యార్థులకు ఆమె తన సొంత ఖర్చులతో అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు సైకిళ్లను బహుకరిస్తానని ప్రకటించారు. ఫిబ్రవరి 15 వరకు మండలంలోని 21 పాఠశాలల విద్యార్థులకు ఈ అల్పాహార సదుపాయం కొనసాగనుంది.. ఈ కార్యక్రమం లో ఎంఈఓ చలపతిరావు, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





## 40వ డివిజన్లోని స్మశానవాటికలకు కనీస సౌకర్యాలు కల్పించాలని

- బల్దియా కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

40వ డివిజన్లోని ఉర్సు కుమ్మరి వాడ హిందూ స్మశాన వాటిక ఉర్సు చెరువు హిందూ స్మశాన వాటిక ఉర్సు కురుమ హిందూ స్మశాన వాటిక లలో ఎవరైనా మరణించినచో వారిని దహన సంస్కారాలు నిర్వహించాలంటే కనీస సౌకర్యం కరువైనా యని వెంటనే అభివృద్ధి పనులు కాంట్రాక్టర్ చేపట్టుటకు తగు చొరవ చూపాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి వరంగల్ మహానగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బా జ్పాయ్ కి వినతి పత్రం ఇచ్చి కోరినారు ఉర్సు హిందూ స్మశాన వాటిక నిత్యం మురు గు నీటితో నిండి ఉంటుందని కనీసం కాల్చడానికి వీలు లేకుండా ఉందని ఉర్సు చెరువు స్మశాన వాటిక విస్తీర్ణం ఎక్కువ లేక మరణించిన వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని ఉరుసు కురుమ స్మశాన వాటిక అంతయు పిచ్చి మొక్కలు పెరిగి ఉన్నాయని ఇట్టి మూడు స్మశాన వాటికలలో మరణించిన వారికి అంత్యక్రియలు జరపడానికి సరైన ప్లాట్ ఫామ్ లు స్థానాల గదులు కూర్చోవడానికి షెడ్లు బట్టలు మార్చుకోవడానికి మహిళలకు గదులు ఏమీ లేవు ఇట్టి స్మశాన వాటికలు అభివృద్ధి పరుచుటకు సీఎంఏ నిధులతో ఒక కోటి 40 లక్షల నిధులు మూడు సంవత్సరాల క్రితం మంజూరు అయినాయని కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మూలంగా స్మశానవాటికలు అభివృద్ధి చెందలేదని తమరు వెంటనే స్మశానవాటికల అభివృద్ధికి చొరవ చూపగలరని కార్పొరేటర్ మరుపల్ల రవి కమిషనర్ చాహత్ బా జ్పేయి ని కోరినారు కమిషనర్ చాహత్ బా జ్పాయ్ గారు స్పందించి కాంట్రాక్టర్ వెంటనే పనులు చేపట్టకు తగు చర్యలు తీసుకుంటమన్నారు.



# ఉపాధి హామీ పథక పరిరక్షణకు ఉద్యమాలు

- ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి
- సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 19:**

వామపక్షాల పోరాట ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని కార్పొరేట్కు సానుకూలంగా వ్యవహరిస్తూ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. ఉపాధి హామీ పథక పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం సోమవారం ఖమ్మంలోని సప్తపది ఫంక్షన్ హాల్లో ప్రారంభ మయ్యాయి. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డి. రాజా మాట్లాడుతూ అనేక ఏళ్ల పాటు వామపక్ష పార్టీలు పోరాడి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సాధించాయని ఇప్పుడు బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలు 40 శాతం వ్యయం భరించాలంటూ పథకానికి తూట్లు పొడుస్తుందని ఆయన తెలిపారు. గ్రామీణ పేదల కోసం తీసుకు వచ్చిన ఈ పథకాన్ని కార్పొరేట్ సంస్థల కోసం రద్దు చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న పశ్చిమబెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, అస్సాం, కేరళ రాష్ట్రాల్లో వివిధ రాజకీయ పక్షాల పరిస్థితిని ఆయన వివరించారు. మతోన్మాద శక్తులను అడ్డుకు నేందుకు కలిసి వచ్చే పార్టీలతో కలిసి పనిచేయాలని రాజా కోరారు. మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ నాలుగు లేబర్ కోడ్ను తీసుకు వచ్చిందని దీనిని నిరసిస్తూ ఫిబ్రవరి 12న 10 జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు



మద్దతుగా జాతీయ కౌన్సిల్లో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. ఢిల్లీలో వాయుకాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరిందని దీనిని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. నిపుణులతో చర్చించి దీనిపై కమ్యూనిస్టు పార్టీ ఒక కార్యాచరణ ప్రకటిస్తుందన్నారు. శతాబ్ది ఉత్సవాలను అత్యంత ఘనంగా -నిర్వహించిన ఖమ్మంజిల్లా సమితితో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సిపిఐ శాఖలను జాతీయ కార్యవర్గం అభినందించింది. జాతీయ కార్యవర్గంలో ఎన్నికలు జరగనున్న పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల ప్రతినిధులు చర్చించారు. కార్య వర్గంలో చర్చించిన నిర్ణయాలను మంగళ, బుధవారాల్లో జరిగే జాతీయ కౌన్సిల్లో చర్చించి కార్యాచరణ ప్రకటించనున్నారు. ఈ సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామపాలనలో సర్పంచ్ లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రభుత్వ పథకాలు ప్రజల గడప గడపకు చేరే విధంగా కృషి చేయాలి
- సర్పంచ్ లు బాధ్యతతో పనిచేస్తే గ్రామాలు అభివృద్ధి బాటలో నిలుస్తాయి- సర్పంచ్ లకు నిర్వహించిన శిక్షణ తరగతులలో జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 19:**

గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవిని ఒక హోదాగా కాకుండా బాధ్యతగా తీసుకుని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థ వంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. నగరంలోని టిటిడిసీ సమావేశ మందిరం నందు జిల్లాలో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయతీ సర్పంచులకు సోమవారం నుండి ఐదురోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని గ్రామ పాలనలో సర్పంచ్ ల పాత్ర, బాధ్యతలు, ప్రజలకు అందించ వలసిన సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజల మన్ననలు పొంది సర్పంచులుగా ఎన్నికైన సందర్భంగా ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు అత్యంత పోటాపోటీగా జరిగేవని, అలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని గెలవడం గొప్ప బాధ్యతను తెచ్చిపెడుతుందని గుర్తు చేశారు. గ్రామ పాలనలో పంచాయతీ సెక్రటరీతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతమైన పరిపాలన అందించాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్యంపై దృష్టి సారించాలని, ప్రతి రోజు ఉదయం ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ జరగాలని, గ్రామ ప్రజలు బయటకు వచ్చే సమయానికి ఊరంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీధి దీపాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కాలనీతో పాటు ప్రధాన కేంద్రాల్లో సరిపడా వీధి లైట్లు ఏర్పాటు చేసి నిర్వహణ చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేందుకు నర్సరీలు అభివృద్ధి చేయాలని, ఉన్న చెట్లకు నీరు పోయడం, కొత్త మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు.

గ్రామ పంచాయతీకి మరింత ఆదాయం పెరిగేలా సరైన సమయంలో పన్నుల వసూలు చేపట్టాలని, తద్వారా పంచాయతీ



నిధులు సమకూర్చుకోవాలని సూచించారు. గ్రామాలలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంకులను కాలానుగుణంగా శుభ్రపరిచి స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందించాలని, పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా వేతనాలు సమయానికి చెల్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. ప్రజాప్రతినిధులుగా కాక ప్రజల సేవకులుగా పనిచేస్తే గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందన, గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామ పంచాయతీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సర్పంచులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, శిక్షణా తరగతుల పర్యవేక్షకురాలు విద్యాలత, సంబంధిత శాఖల అధికారులు, ఖమ్మం జిల్లాలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు వరంగల్ జిల్లా సైన్స్ ఫేయిర్ కు పోటెత్తిన విద్యార్థులు

- శాస్త్రీయ ఆవిష్కరణలకు వేదిక అయిన ప్రదర్శన.
- సైన్స్ ఫెయిర్ ను సందర్శించిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద.
- విద్యార్థి దశ నుండే సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి.
- కలెక్టర్ డాక్టర్ సత్యశారద.
- 6000 మంది విద్యార్థులు, వెయ్యి మంది ఇతర సందర్శకుల రాక.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ ఉర్సు గుట్ట తాళ్ళపద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్న ఇన్స్పైర్ అవార్డ్స్ మనక్ ఆర్ బి వి పి సైన్స్ ఎగ్జిబిషన్ కి రెండవ రోజు ఉదయం నుంచే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శాస్త్రాభిమానులు బారులు తీరారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన బాలబాలికలు తమ ప్రతిభను శాస్త్రీయ ఆలోచనలతో సమన్వయం చేస్తూ, సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే విధంగా రూపొందించిన మోడళ్లు ప్రదర్శించారు. ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ను సందర్శించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద విద్యార్థుల ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ అభినందనలు తెలిపారు. విద్యార్థులు సైన్స్ ఫెయిర్ స్ఫూర్తితో మున్ముందు మరిన్ని ఉత్తమమైన ప్రాజెక్టులు రూపొందించాలని, పాఠశాల స్థాయి నుండి సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ఉపాధ్యాయులు ఉపయోగించు కోవా లని, విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించేలా కృషి చేయాలని కోరారు. జిల్లాలోని 85 ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల, కస్తూర్బా, టెక్నికల్ పాఠశాలల నుంచి 6000 మందివిద్యార్థులు పాల్గొన్నారు. వెయ్యికి పైగా ఇతరులు వీక్షించారు. శాస్త్రం పట్ల విద్యార్థుల ఆసక్తి, ప్రయోగ పరిజ్ఞానం, సృజనాత్మకత చూసి సందర్శకులు ముచ్చటపడ్డారు. అటవీశాఖ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. జీవవిజ్ఞానం, పర్యావరణ సంరక్షణ, నీటి నిర్వహణ, పునర్వినియోగ శక్తులు, వ్యవసాయ యాంత్రీకరణ, సుస్థిర అభివృద్ధి, రోబోటిక్స్, టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలు వంటి విభాగాల్లో విద్యార్థులు సరికొత్త నమూనాలు ప్రదర్శించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ "గ్రామీణ, పట్టణ, ఆదివాసి పరిసరాల నుంచి వచ్చిన విద్యార్థులు శాస్త్రీయమైన ఆలోచనలతో ముందుకు రావడం ఇది భారత భవిష్యత్తుకు గొప్ప సంకేతమన్నారు. శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడం, ప్రయోగాత్మక జ్ఞానం పాఠశాల స్థాయి నుంచే పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం" అన్నారు. జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విభిన్న ఆలోచనలతో విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించడం సంతోషదాయకమన్నారు. డిసెంబర్ రెండవ వారంలో రాష్ట్రస్థాయిలో జరిగే ప్రదర్శనలో జిల్లా స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన ప్రాజెక్టులను పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల వినూత్న ప్రాజెక్టులు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. రైతులకు ఉపయోగపడే స్మార్ట్ సీడ్ ప్లాంటర్, అప్రమత్తత కలిగించే రోడ్



యాక్సిడెంట్ అలర్ట్ సిస్టమ్, నీటి కొరత నివారణకు గ్రౌండ్ వాటర్ రీచార్జ్ మోడల్, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్, పారిశుద్ధ్యానికి సెన్సార్ ఆధారిత డస్ట్ బిన్, అనారోగ్యులను పర్యవేక్షించే హెల్త్ మానిటరింగ్ బ్యాండ్, శారీరక శ్రమ తగ్గించే శ్రామికుల కోసం బరువుల మోయు యంత్రం లాంటి ప్రాజెక్టులు సందర్శకుల ప్రశంసలు అందుకున్నాయి. పాఠశాల విద్యార్థుల్లో సమాజ సేవ భావన పెంపొందించేందుకు, సమస్యలను శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషించి పరిష్కార మార్గాలను ఆచరణలోకి తేవడానికి ఈ వేదిక ఎంతగానో దోహదపడుతోందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో టీమ్ వర్క్, పరిశోధనా దృక్పథం, ప్రదర్శన నైపుణ్యం, సాంకేతిక సామర్థ్యాల పెంపుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని అన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ మనకు తెలిసిన పాఠశాల జ్ఞానం పుస్తకాల వరకే కాకుండా ప్రయోగాల రూపంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్చే అవకాశం ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ మనకు ఇచ్చింది. ఈ వేదిక మాలోతైన ఆలోచనలకు ప్రోత్సాహం ఇచ్చింది" అని చెప్పారు. ప్రదర్శనను సందర్శించిన తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభ పట్ల ఆనందం వ్యక్తం చేసారు

"ఈ తరం పిల్లల్లో శాస్త్రీయ చైతన్యం పెరగడం ఎంతో ఆనందం. భవిష్యత్తులో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకులు తయారుకావడానికి ఇది గొప్ప పునాది" అని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించడం ఎలా అనే అంశంపై ఈరోజు సెమినార్ కార్యక్రమము నిర్వహించబడిందని, మంగళవారం ముగింపు కార్యక్రమం ఉందని, వివిధ పాఠశాలలు విద్యార్థులను సైన్స్ ఫెయిర్ కు పెద్ద ఎత్తున తీసుకుని రావాలని డిఇఓ రంగయ్య నాయుడు ,జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ కోరారు.

# పట్టణ ప్రాంతాల్లో వడ్డి లేని రుణాల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలి

- డిప్యూటీ సిఎం. భట్టి విక్రమార్క మల్లు- ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డి లేని రుణాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలని చేయాలని డిప్యూటీ సీఎం.భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం హైదరాబాద్ నుంచి ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పంపిణీ పై పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క), వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ కే. రామ కృష్ణా రావు, ఇతర ఉన్నతాధి కారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.

**ఈ సమావేశానికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.**

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల నాణ్యత పట్ల మహిళల నుంచి మంచి స్పందన వస్తుందని వివరించారు. పట్టణ ప్రాంతాలలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహిళా సంఘాలలో సభ్యులుగా లేని వారికి రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో



ఎటువంటి రద్దీ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు మహిళలకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పట్టణాలలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి మహిళా సమాఖ్యలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. వడ్డి లేని రుణాల పంపిణీ కార్యక్రమం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రతి పట్టణం పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలు స్థానిక ప్రజా ప్రతినిధులకు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి గీత, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి ప్రజా సంక్షేమానికి పథకాల అమలు

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- వేములవాడ లో 392 ఎస్ హెచ్ జీలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద వేములవాడ పట్టణంలోని 392 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.1 కోటీ ల 46 లక్షల 19 వేల 636 రూపాయల చెక్కులను ఇందిరమ్మ చీరలను వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి సోమవారం పంపిణీ చేశారు ఇచట ఆర్డీవో మహిళ అధికారులు సిబ్బంది మహిళలు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు రాకముందే మున్సిపల్ ఎన్నికలకు కేబినెట్లో ఓకే చెప్పడం సమంజసం కాదు

- మున్సిపల్లో బీసీలకు ఇస్తానన్న 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్లను ప్రభుత్వం ఇచ్చి తీరాల్సిందే!
- పార్టీపరంగా ఇస్తానన్న 42 శాతం ఆలోచనను విరమించుకోవాలి పార్టీ పర రిజర్వేషన్లు వద్దే వద్దు రాజ్యాంగ బద్దంగా రిజర్వేషన్లు కావాలి!
- కొండ దేవయ్య పటేల్
- రాష్ట్ర గౌరవ అధ్యక్షులు
- బీసీ సాధికారిత సంఘములి
- పొలాస నరేందర్ ఇంచార్జీ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీసీలకు స్థానిక ఎన్నికల్లో చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్దంగా, 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి,హైకోర్టు తీర్పు రాకుండానే నిన్న మేడారంలో జరిగిన కేబినెట్లో మున్సిపల్ ఎన్నికలకు ఓకే చెప్పడం సమంజసం కాదని,కోర్టు అడ్డంకులు,కేంద్రంలో బీసీ బిల్లులు పెండింగ్లో ఉన్నందున,గ్రామాల అభివృద్ధికి కేంద్రం నుండి రావాల్సిన నిధులు 3 వేల కోట్లు మురిగి పోతాయని కుంటి సాకులతో,2 కోట్లకు పైబడిన బీసీలకు అన్యాయం చేయొద్దని,నిన్నటి మేడారంలో జరిగిన కేబినెట్లో మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నామని, చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామని పదే పదే చెప్పిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, పొలాస నరేందర్ ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ బీసీ సాధికారిత సంఘము మాట్లాడుతూ అన్నారు.స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల్లో కేవలం



17 శాతం రిజర్వేషన్లను కల్పించడం, ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో 31.4 శాతం కల్పించడంపై అఖిలపక్ష పార్టీల నేతలు పోరాడాలని బీసీ నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామంటున్న ఆలోచనను విరమించుకుని రాజ్యాంగ బద్దంగా చట్టబద్ధంగా శాస్త్రీయంగా రిజర్వేషన్లను కల్పించాలని ,ఏది ఏమైనప్పటికీ చట్టబద్ధంగా బీసీ రిజర్వేషన్లు అమలు జరిగేంతవరకు ఎలాంటి స్థానిక ఎన్నికలు జరుపవద్దని కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# 16వ వార్డులో బీజేపీకి షాక్

- కాంగ్రెస్ లో చేరిన బీజేపీ నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని 16వ వార్డు అశోక్ నగర్ కాలనీకి చెందిన బీజేపీ నాయకులు ఆ పార్టీకి బిగ్ షాక్ ఇచ్చారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ వార్డ్ ఇంచార్జి బట్టు అరుణ్ కుమార్ తో పాటు 20మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై బీజేపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అశోక్ నగర్ కాలనీకి చెందిన బీజేపీ పార్టీ యువకులు మణికంఠ, చింటూ, ప్రీతం, పవన్, చిక్కి, రాజేష్, విలాస్, సాయి, మన్ను, మింటూ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చాట్ల వంశీ కృష్ణ, పంపరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పిట్ల రాములు, గడ్డం హరిధర్ రెడ్డి, బల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకున్న ప్రభుత్వ విప్ ఆది

- పోరాటాల స్ఫూర్తి త్యాగాల కీర్తి
- వన దేవతలు సమ్మక్క సారలమ్మ చరిత్ర

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ లను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మంత్రులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇచ్చట మంత్రులు సీతక్క ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మహామండపం పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాజన్న ఆలయంలో నిర్మాణంలో ఉన్న మహామండపం రాఫ్టింగ్ ఫౌండేషన్ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరిశీలించారు ఈ సందర్భంగా జరుగుతున్న పనుల నాణ్యత పురోగతిపై అధికారులతో చర్చించారు నిర్దేశిత గడువులోపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఆలయ అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు కాగా సోమవారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం చేసి ప్రారంభించిన సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విప్ ని అడిగి తెలుసుకున్నారు..







# సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆటల ,పాటల పోటీలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సోమవారం సాయంత్రం ఐదు గంటలకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆటల ,పాటల పోటీలను జిల్లా అధ్యక్షులు పున్న రాజేశ్వర్ ప్రారంభించారు .వారికి ప్రధాన కార్యదర్శి ఎం రాజన్న సహకరించారు. నేటి నుండి ఈనెల 25వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించబడును. మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి ఆటలు ,పాటలు దోహదపడతాయని అధ్యక్షులు వారు తెలియజేశారు. క్యారం డబుల్ మరియు సింగల్, రమ్మీ కప్, చెస్, యోగ, నడక, షటిల్ డబల్ మరీ సింగిల్స్ పాటల పోటీలు. గెలుపొందిన వారికి గణతంత్ర దినోత్సవం నాడు బహుమతులు అందజేయబడును. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం రాజన్న, ఉపాధ్యక్షులు డాక్టర్ పివి నరసింహం, కోశాధికారి జైహింద్ గౌడ్, ముఖ్య కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి పురుషోత్తం, టి రామ్ కిషన్ జి రాజారెడ్డి ,ఆంధ్ర బ్యాంక్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబానికి బండారి శ్రీనివాస్ పరామర్శ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి గ్రామానికి చెందిన పోచంపల్లి అనిల్ గత 11 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించగా, విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ (టిఆర్ఎస్) నాయకుడు బండారి శ్రీనివాస్ బాధితుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనిల్ అకాల మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆయన భార్య, ఇద్దరు కుమార్తెలు మరియు కుమారుడిని ఓదార్చి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ తన వంతు తక్షణ సహాయంగా 25 కేజీల బియ్యం బస్తాను అందజేశారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ పేద కుటుంబాన్ని ప్రభుత్వం మరియు దాతలు ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



## వివిధ బీడీ యూనియన్ల నుండి సిఐటియు యూనియన్ లో చేరిన ప్యాకింగ్ కార్మికులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిఐటియు యూనియన్ ఆఫీసులో రాహుల్ బీడీ కంపెనీ (దీపక్ బీడీ కంపెనీ) ప్యాకర్స్ 12 మంది ప్యాకింగ్ కార్మికులు తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కరోల్ల సత్యం సమక్షంలో సిఐటియు లో చేరడం జరిగింది. సిఐటియు చేస్తున్న కార్యక్రమాలు అనేక పోరాటాలకు ఆకర్షితులై సిఐటియు లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బోనకొండ శ్రీహరి ప్యాకర్స్ నర్సింలు సాయి రెడ్డి చిరంజీవి శంకర్ నర్సింలు రామ్ శ్రీనివాస్ కిష్టయ్య రమేష్ లింగం తదితరులు పాల్గొన్నారు.




## జనసేన నాయకుల అభ్యర్ధన

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అదిలాబాద్ జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ మంతెన సంపత్ కోరారు. సోమవారం చెన్నూరు పట్టణ ప్రెస్ క్లబ్ కేంద్రంగా జనసేన పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతు జరగనున్న ఎన్నికల్లో చెన్నూరు పట్టణంలోని 18 వార్డుల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని, ప్రజలు పార్టీ అభ్యర్థులను ఆదరించాలని కోరారు. జనసేన పార్టీలో చెన్నూరు పట్టణ నుండి జెన్నాం సుబ్బలక్ష్మి, జెన్నాం నాగభూషణం, హరికృష్ణ తదితరులు పార్టీలో చేరారు. నూతన సభ్యులకు సంపత్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీని గడప గడపకు తీసుకెళ్లి, చెన్నూరు నియోజకవర్గం తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ గొంతును బలంగా వినిపిస్తాం అన్నారు. ఈ సమావేశంలో నాయకులు సిద్ధు, మాయ రమేష్, రాజా రవికిరణ్, నవీన్ గంధం, శేఖర్ ఇప్ప, రఘు, మహేందర్, బాలు అభిషేక్, శ్రీనాథ్, హరికృష్ణ, ఆవుల సాగర్ పాల్గొన్నారు.



## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీపై వేములవాడ ఏఎస్పి ఐపీఎస్ అధికారి పరిశీలన

**- ఆలయ ఈఓ రమాదేవి పోలిసు సిబ్బంది**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఇటీవల భక్తుల రద్దీ అధికంగా కొనసాగింది. నిన్న ఆదివారం ఉదయం నుంచి సోమవారం రాత్రి వరకు భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండగా, అనంతరం రద్దీ కొంత తగ్గింది. ఈ నేపథ్యంలో వేములవాడ ఏఎస్పి రుత్విక్ సాయి ఐపీఎస్, ఆలయాన్ని సందర్శించి కోడె క్యూలైన్లు, ఉచిత దర్శనం శీఘ్రదర్శనం క్యూలైన్లు పార్కింగ్ ఏర్పాట్లు మరియు ఆలయంలోని వివిధ ప్రాంతాలను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో ఆలయ ఈవో రమాదేవి ఆలయ ఉద్యోగులు మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు. భక్తుల రద్దీని సమర్ధవంతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలను వారు ఐపీఎస్ అధికారికి వివరించారు ఇచట ఆలయ అధికారులు సూపర్డెంట్ అధికారులు ఆలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది మహేందర్ ఏఎస్పై సిఐఆర్ఎఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.





# ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేస్తాం

**- అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది - మంతులు గడ్డం వివేకానంద, జూపల్లి కృష్ణారావు**

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

రాష్ట్రంలో ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ప్రజా సేవ చేస్తున్నామని, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో 47 కోట్ల 11 లక్షల రూపాయలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేసి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. వృత్తి విద్యా కోర్సులలో నైపుణ్య శిక్షణను అందించి యువతకు ఉపాధి కల్పించడం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 40 కోట్ల రూపాయలతో అంతర్గత రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందని, సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని స్పష్టం చేశారు. గడిచిన పది సంవత్సరాలుగా అందని రేషన్ కార్డులను అర్హులకు అందించి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ సోమనపల్లి ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టి కొనసాగుతున్నాయని తెలిపారు. చెన్నూర్ లో మహిళా సంఘాలకు పెట్రోల్ బంకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఇసుక మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకు వినియోగదారులకు ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకం క్రింద చెన్నూర్ మున్సిపాలిటీకి 30 కోట్ల రూపాయలు మంజూరు చేసి నీటి ట్యాంకులు, పైప్ లైన్ల నిర్మాణం చేపట్టి ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని నిరంతరం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎంతో మంది తెలంగాణ ప్రజల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా దాదాపు 20 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం



జరిగిందని, రైతు భరోసా, రైతు భీమా పకడ్బందీగా అమలు చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రజల సంక్షేమం దిశగా కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం ప్రతినెల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూరు పట్టణంలో ప్రభుత్వం చేపట్టిన అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా సమీప ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పనులను వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆదాయం చేకూరేలా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మహిళల సంక్షేమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల జారీ వంటి అనేక కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం చెన్నూర్ పరిధిలోని 214 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 76 లక్షల 65 వేల 430 రూపాయల చెక్కును అందజేశారు. చెన్నూర్ పట్టణంలోని 16వ వార్డు కొత్తగూడెం కాలనీలో 50 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో ముదిరాజ్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. 8వ వార్డులో 1 కోటి 40 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో బైపాస్ సి సి రోడ్డు నిర్మాణం, 9వ వార్డులో 18 లక్షల 50 వేల రూపాయలతో సి సి రోడ్డు పనులు, 15వ వార్డులో 20 లక్షల రూపాయల ఎస్ బి ఎం నిధులతో నూతన ఆస్పిరేషన్ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాంక్షల పాలన బీఆర్ఎస్ ది, రాక్షస పాలన కాంగ్రెస్ ది

**- ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు. - బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

దాస్యం వినయ్ భాస్కర్ మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, నాయకులు నరెడ్ల శ్రీధర్, పులి రజినీకాంత్, కొడకండ్ల సదాంత్, రమేష్ తో కలిసి హనుమకొండలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు సోమవారం సాయంత్రం వెళ్లి కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను కలిశారు. ఈ సందర్భంగా సీపీఐ వంద సంవత్సరాల బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం రోజున ఖమ్మం లో జరిగిన సీపీఐ బహిరంగ సభలో బీఆర్ఎస్ పార్టీ దిమ్మెలు కూల్చాలని అనడాన్ని యావత్ తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ 14 సంవత్సరాలు అలుపెరుగని ఉద్యమం, పోరాటం చేసిందని గుర్తు చేశారు. తొమ్మిదిన్నర సంవత్సరాలల్లో బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు తెలంగాణను అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీ మీద రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నాడని విమర్శించారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి తెలంగాణ ప్రజలను ఏకం చేసి ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ కి దక్కుతుందని తెలిపారు. ఆకాంక్షల పాలన బీఆర్ఎస్ ది అని, రాక్షస పాలన కాంగ్రెస్ ది అని విమర్శించారు. తెలంగాణలో ఏ ఒక్క దిమ్మె కూలిన మహిమ గల మహబూబాబాద్ రాళ్ళతో కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజలను డైవర్ట్ చేయడం మాని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.



మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన, ప్రతీకార పాలన సాగుతోందని అన్నారు రేవంత్ రెడ్డి ఖమ్మం బహిరంగ సభలో పాల్గొని మతిభ్రమించి మాట్లాడారని విమర్శించారు. తెలంగాణ పార్టీ గద్దెలు కులుతాయంటే కాంగ్రెస్ పార్టీ మనుగడే ఉండదని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ పనితనం ఏందో తెలుస్తదని అన్నారు. సమ్మక్క సారక్కల మీద ప్రమాణం చేసే ఇచ్చిన హామీలను అమలు చేశావా అని ప్రశ్నించారు. రాష్ట్ర రైతు రుణ విమో చన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమాన్ని కొనసాగించామని అన్నారు తెలంగాణ ఉద్యమ పార్టీ గద్దెలు కూలగొట్టమని కాంగ్రెస్ నాయకులకు చెప్పి రెచ్చగొడుతునావా అని ప్రశ్నించారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలలో ఏ ఒక్క వర్గానికి మేలు చేయలేదని విమర్శించారు. 420 హామీలు, 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## బంగారు ఆభరణాల కోసం తల్లిపై కొడుకు దాడి

**- అదుపులోకి తీసుకున్న పోలీసులు - ఏ ఎస్ పి చైతన్య రెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివేకానంద కాలనీ, మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న అపార్ట్మెంట్లో జరిగిన హత్యాయత్నంను పోలీస్లు వేగంగా స్పందించి నిందితుడిని అదుపులోకి తీసుకొని కీలక వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఫిర్యాదు దారుడు కంచర్ల శంకర్ (57 సం.), వాచ్మెన్, వివేకానంద కాలనీ, కామారెడ్డి వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేవారు. ఫిర్యాదు వివరాల ప్రకారం నిందితుడు కంచర్ల రాజేష్ (ఫిర్యాదిదారుడి కుమారుడు) మద్యం సేవించి ఇంటికి వచ్చి తన తల్లి కంచర్ల గౌరవ్వ (56 సం.)తో గొడవ పడి, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును అమ్మి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అనంతరం నేరపూరిత ఉద్దేశ్యంతో తన తల్లిపై ఇనుప కడియం ఇనుప రాడ్తో ముఖం, తలపై పదేపదే దాడి చేసి తీవ్రమైన గాయాలకు కారణమయ్యాడు. గాయపడిన మహిళను వెంటనే పోలీసు పెట్రోలింగ్ కారులో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తదుపరి జిల్లా ఎస్పీ ఆదేశానుసారం కామారెడ్డి ఏఎస్పీ చైతన్య సూచనల మేరకు పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడిని 24 గంటలలోపు పట్టుకున్నారు. అతని వద్ద నుండి దొంగ సొత్తు, నేరానికి ఉపయోగించిన ఆయుదాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడి వివరాలు కంచర్ల రాజేష్ ఇంటి నెంబరు 1-4-202, పీఎంహెచ్ కాలనీ,




కామారెడ్డి, ప్రస్తుతం వివేకానంద కాలనీ, కామారెడ్డి పోలీసు విచారణలో భాగంగా నిందితుడు కంచర్ల రాజేష్ను అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి దాడికి ఉపయోగించిన ఇనుప కడియం, బాధితురాలి మెడ నుండి తీసుకున్న మూడు తులాల బంగారు గొలుసులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటూ, తదుపరి దర్యాప్తు కొనసాగుతుందన్నారు.

## ధన్యవాదాలు తెలిపిన సి.ఐ.టి.యు నాయకులు



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సి.ఐ.టి.యు 17వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసిన కార్మికులకు, వివిధ ఏరియాల నుండి మహాసభకు హాజరైన యూనియన్ ప్రతినిధులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా సోమవారం నిర్వహించిన సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, కార్యదర్శులు అల్లి రాజేందర్ లు మాట్లాడారు. మహాసభలలో పాల్గొన్న యూనియన్ ప్రతినిధులతో కొత్త కమిటీని ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులుగా భూపాల్, అధ్యక్షులుగా మంద నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల రాజారెడ్డి, కోశాధికారిగా సాయిరెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా అల్లి రాజేందర్ లు ఉన్నట్లు తెలిపారు. మందమరి ఏరియా నుండి బద్రి, ఆదర్శ్, పసునూటి శ్రీకాంత్, నాగవెల్లి శ్రీధర్, ధన్సెట్టి సురేష్ లను వర్కింగ్ కమిటీ లోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ పేలుడు పదార్థాల కేసులో నిందితుల అరెస్ట్ , భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం









## - జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర వెల్లడి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త;**

కామారెడ్డి జిల్లా రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పేలుడు పదార్థాల కొనుగోలు, నిల్వ, రవాణా మరియు అమ్మకం చేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. కేసు వివరాలలోకి వెలితే తేదీ18. 01.2026 నాడు ఉదయం10:30 గంటల సమయంలో, రామారెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ. పి. రాజశేఖర్గారు రామారెడ్డి రథాల గైని ప్రాంతంలో సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, గర్గుల్ గ్రామం వైపు నుంచి అనుమానాస్పదంగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనాన్ని గమనించారు. పోలీసులను చూసి వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా, వారిని వెంబడించి పట్టుకొని విచారించగా వారు ఎటువంటి అనుమతులు లేకుండా జెలటిన్ స్టిక్స్, డిటోనేటర్లు మరియు వైరులను నిజామాబాద్ జిల్లా నందిపేట్ గ్రామానికి చెందిన వరికుప్పల నర్సింలు నుండి కొనుగోలు చేసి గాంధారి మండలంలో నివాస ప్రాంతాల మధ్య ఉన్న బండ రాళ్లను పేల్చేందుకు తరలిస్తున్నట్టు తెలిసినది. వీరు గతములో కామారెడ్డి మరియు పరిసర ప్రాంతాలలో కూడా ఇలా పేలుడు పదార్థాలు ఉపయోగించి బండరాళ్లను పగులగొట్టినారు. ఇట్టి విషయములో జతీ. చీశీ. 09/2026ఖ/ూవఢ 288 దీచీూ, 9(దీ)(1)(ఎ) & 9(దీ)(1)(ఎ)(ఎ) జు×జూశ్రీశీంఱజవ ూఙ్ఞఖఱఅ ూవఢ 4 & 5 జు×జూశ్రీశీంఱజవ ంబఎఖ్ఞఱఅఎవ ూఙ్ఞ కింద రామారెడ్డి పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయబడినది.

నేరస్తులు రాజు,
శేషు లాల్ ల నుండి
స్వాధీనపు వివరములు
1 వద్ద నుంచి:
50 జెలటిన్ స్టిక్స్
హోండా షైన్ ద్విచక్ర వాహనం (టూ16 జుఫీ 7607)
ఒక ఐఫోన్ మొబైల్ ఫోన్
2 వద్ద నుంచి:
6 డిటోనేటర్లు
సుమారు 52 మీటర్ల వైరు
ఒక జియోభారత్ కీప్యాడ్ మొబైల్ ఫోన్
స్వాధీనం చేసుకున్నారు.

పై ఇద్దరు నేరస్తుల సమాచారముతో పోలీసులు నందిపేట్ గ్రామానికి వెళ్లి
ూ3: వరికుప్పల నర్సింలు
ఇప్పుడు నందిపేట్ గ్రామం మరియు మండలం, నిజామాబాద్ జిల్లా వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఇతను అక్రమంగా పేలుడు పదార్థాలను ఎలాంటి లైసెన్సులు లేని వ్యక్తులకు కూడా అధిక ధరలకు అమ్ముతున్నాడు

**3 వద్ద నుంచి:**
20 జెలటిన్ స్టిక్స్
4 డిటోనేటర్లు
సుమారు 5 మీటర్ల వైరు
ఒక ఒప్పో మొబైల్ ఫోన్
రెండు రిజిస్టర్స్

ఈ విచారణలో పేలుడు పదార్థాల లైసెన్స్ ఉన్న 4: ఓరుసు సాయి మల్లు ఏ మల్లేష్, మాచర్ల గ్రామం, ఆర్మూర్ మండలం, నిజామాబాద్ జిల్లా. ఇతను ఈ పూర్తి అక్రమ వ్యవహారములో ప్రమేయం ఉన్నట్లు వెల్లడైంది. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు. అక్రమంగా పేలుడు పదార్థాల వినియోగం వలన ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం కలిగుతుందని తెలిసి కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా యస్ పి హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలు ఎక్కడైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరు. ఇట్టి కేసులో చాకచక్యముగా వ్యవహరించిన కామారెడ్డి రూరల్ సీ.ఐ. ూ.రామన్, రామారెడ్డి ఎస్ఐ, రాజశేకర్ , మాచారెడ్డి ఎస్ఐ అనిల్,జం మహేందర్, సిద్దా రాములు మరియు ఎ కైలాష్ లను జిల్లా ఎస్పీఅభినందించడం జరిగింది. ముఖ్యంగా, ఈ కేసు దర్యాప్తులో క్షేత్రస్థాయిలో విశేష ప్రతిభ కనబరిచిన హోంగార్డ్ కైలాష్‌ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, వారికి నగదు బహుమతిని అందజేశారు.

# వీధి కుక్కలను చంపడం దారుణం

## - వాటికి జీవించే హక్కును హరిస్తారా
## - సినీనటి రేణూదేశాయ్ ఆగ్రహం

**హైదరాబాద్,జనవరి19 నీలగిరి వార్త:**

వీధి కుక్కలను చంపడంపై ప్రముఖ సినీనటి రేణూదేశాయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వీధి కుక్కల దాడుల పేరుతో వాటిని హతమార్చడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ భూమిపై ప్రతి జీవికీ జీవించే హక్కు ఉందని స్పష్టం చేస్తూ, కుక్కలను చంపడం దారుణమని ఆమె వ్యాఖ్యానించారు. వీధి కుక్కలపై ద్వేషంతో మాట్లాడుతున్న కొందరిపై రేణూ దేశాయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తున్నవారికి పిచ్చి పట్టిందంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల దాడులపై వస్తున్న విమర్శలపై ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. '100 కుక్కల్లో ఐదు కుక్కలు కరిస్తే మిగతా అన్నింటినీ చంపేయాలా?' అంటూ ప్రశ్నించారు. సమస్యకు పరిష్కారం హింస కాదని, సరైన నిర్వహణ, వ్యాక్సినేషన్ అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. 'కేవలం కుక్కల వల్ల మృతి చెందినవారివే ప్రాణాలా?' అంటూ ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదాల్లో, దోమల వల్ల వచ్చే వ్యాధులతో చనిపోయిన వారి ప్రాణాలకు విలువ లేదా? అని ప్రశ్నిస్తూ, సమస్యలను సమగ్రంగా చూడాలని సూచించారు. వీధి కుక్కల హత్యలను ఖండిస్తూ.. 'ఈ భూమిపై ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది' అని స్పష్టం చేశారు. మనుషుల నిర్లక్ష్యం వల్లే చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, జంతువులపై నింద వేయడం సరికాదని ఆమె పేర్కొన్నారు. కుక్కలను చంపడం దారుణమని, ఇది మానవత్వానికి మచ్చ అంటూ వ్యాఖ్యానించారు. చట్టపరంగా కూడా జంతువులను హతమార్చడం నేరమని గుర్తు చేశారు. ఈ అంశంపై మాట్లాడుతున్న సమయంలో మీడియా ప్రతినిధులతో జరిగిన వాగ్వాదంపై కూడా రేణూదేశాయ్ స్పందించారు. 'ఓ వ్యక్తి నన్ను ఉద్దేశించి మాట్లాడారని.. అందుకే ఆ వ్యక్తి గురించి మాట్లాడాల్సి వచ్చింది' అని స్పష్టం చేశారు. తాను ఎవరినీ అనవసరంగా అవమానించలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ వివాదాన్ని రాజకీయ రంగుకు ముడిపెట్టడంపై రేణూదేశాయ్ అసహనం వ్యక్తం చేశారు. 'నాకు పాలిటిక్స్ ఇష్టం లేదని... నేను ఏ రాజకీయ పార్టీలోకి వెళ్లడం లేదు. నా వ్యాఖ్యలను రాజకీయ కోణంలో చూడొద్దు. అలానే నా వ్యక్తిగత జీవితాన్ని ఈ అంశానికి ముడిపెట్టకండి. నా పిల్లలను ఇందులోకి లాగొద్దు' అంటూ మీడియాకు రేణూదేశాయ్ విజ్ఞప్తి చేశారు.

# పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు

## - నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ప్రారంభించిన దామోదర

**హైదరాబాద్,జనవరి19 నీలగిరి వార్త:**

పేద ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. పీపీపీ పద్ధతిలో తులసి థెరప్యూటిక్స్‌తో కలిసి స్టెమ్ సెల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేశారు. నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడారు. అమెరికాకు చెందిన తులసి థెరప్యుటిక్స్ సహకారంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. ఒక పెద్ద వృక్షానికి విత్తనం ఎంత ముఖ్యమో.. మన శరీరానికి స్టెమ్ సెల్స్ అంతే ముఖ్యమని వివరించారు. స్టెమ్ సెల్స్ నుంచి కొత్త కణాలను, అవయవాలను తయారు చేయొచ్చని మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు. మన శరీరంలో ఏదైనా భాగం దెబ్బతిన్నప్పుడు భాగాన్ని రిపేర్ చేసే అద్భుతమైన శక్తి.. మూల కణాలకు ఉంటుందని వెల్లడించారు. మందులతో నయం కాని మొండి వ్యాధులను కూడా నయం చేయగలిగే శక్తి ఈ స్టెమ్ సెల్స్‌కు ఉందని తెలిపారు. క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధులు, తలసేమియా వంటి జబ్బులతో బాధపడేవారికి ఈ చికిత్స సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. ఆయా వ్యాధుల వల్ల శరీరంలో దెబ్బతిన్న కణజాలాన్ని మళ్లీ కొత్తగా సృష్టించేందుకు ఈ చికిత్స ఉపయోగపడుతుందని వెల్లడించారు. ప్రస్తుతం స్టెమ్ సెల్ చికిత్స కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లోనే అందుబాటులో ఉందని... అది కూడా లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న పని అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సామాన్యులకు కూడా అత్యాదునిక వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రస్తుతం ఈ ల్యాబ్‌లో స్టెమ్ సెల్స్‌పై లోతైన పరిశోధనలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. పరిశోధనల ఫలితంగా, భవిష్యత్తులో నిమ్స్‌లోనే పేషెంట్లకు అతి తక్కువ ఖర్చుతో స్టెమ్ సెల్ థెరపీ అందించగలుగుతామని తెలిపారు. త్వరలోనే ఈ ల్యాబ్ రీసెర్చ్ ఫలాలు ప్రజలకు అందుతాయని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నూతనంగా ఎన్నికైన సర్పంచుల శిక్షణా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 532 గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులకు తేదీ 19.01.2026 నుండి 28.01.2026 వరకు షెడ్యూల్ ఖరారు చేయబడి మొదటి విడతలో భాగంగా తేదీ 19.01.2026 నుండి 23.01.2026 వరకు దోమకొండ, లింగంపేట్, బాన్సువాడ, మహమ్మద్‌నగర్, బిక్నూర్ మండలాలకు చెందిన సర్పంచులకు శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని ఈ క్రమంలో సోమవారం మొదటి రోజు 16 మంది సర్పంచులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచులు, ఉపసర్పం చులు, పంచాయతీ కార్యదర్శుల బాధ్య తలను సమగ్రంగా అవగాహన చేసుకొని గ్రామసభల నిర్వహణ, ఆదాయ వనరుల పెంపు, నిధుల సమర్థవంతమైన వినియో గంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచి ంచారు. గ్రామాభివృద్ధికి బాధ్యతా యుతంగా పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా పరిషత్ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎనిమిది మంది టిఓటిలు నిర్వహిస్తున్నారనీ టిఓటిలుగా డిఎల్పిఓ సురేందర్, డిఎల్పిఓ ఎల్లారెడ్డి, ఎంపీడీవో ఎస్.ఎస్. నగర్, ఎంపీడీవో రామారెడ్డి, అడిషనల్ డిఆర్డీఓ, ఎంపీఓ (థర్డ్ వై), ఎంపీఓ ఎస్.ఎస్. నగర్, ఈసీ బిక్నూర్, ఎంపీఓ లింగంపేట్ శిక్షణ అందిస్తున్నారు.

# సి మిత్రకు భారీగా స్పందన

## - న్యాయం కోసం ఫిర్యాదుల వెల్లువ
## - పది రోజుల్లో వేయి ఫిర్యాదులు రాక

**హైదరాబాద్,జనవరి19 నీలగిరి వార్త:**

సైబర్ నేరాల బాధితులకు భరోసా కల్పించే దిశగా హైదరాబాద్ పోలీసులు మరో కీలక ముందడుగు వేశారు. బాధితులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఇంటి నుంచే ఫిర్యాదు చేసేలా రూపొందించిన వినూత్న కార్యక్రమమే 'సీ-మిత్ర' ఈ కార్యక్రమం జనవరి 9వ తేదీన సీ-మిత్ర కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది. ఇది అమల్లోకి వచ్చిన మొదటి 10 రోజుల్లోనే దాదాపు 1000 మంది సైబర్ బాధితులకు ఫోన్ కాల్స్ చేసినట్లు హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు. రోజుకు సగటున 100 మంది బాధితులతో వర్చువల్‌గా పోలీసులు సంభాషిస్తున్నారని పేర్కొన్నారు. సీ-మిత్రలో ప్రత్యేకంగా నియమించిన వర్చువల్ పోలీస్ బృందం, సైబర్ బాధితులతో నేరుగా మాట్లాడుడుతున్నారని హైదరాబాద్ పోలీసులు తెలిపారు. నేరం ఎలా జరిగిందో తెలుసుకోవడం, అవసరమైన వివరాలు సేకరించడం, ఫిర్యాదు ఎలా చేయాలో మార్గనిర్దేశర చేయడం వంటి సేవలు అందిస్తున్నామని అన్నారు. దీంతో బాధితుల్లో భయం తగ్గి, పోలీసులపై నమ్మకం పెరుగుతోందని అధికారులు చెబుతున్నారు. సీ-మిత్ర కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే 200కి పైగా ఫిర్యాదు డ్రాఫ్టులు సిద్ధం చేశామని పోలీసులు వెల్లడించారు. బాధితుల సమాచారం ఆధారంగా ఆటోమేటిక్‌గా కంప్లైంట్ ముసాయిదా తయారు చేసినట్లు తెలిపారు. ఈ డ్రాఫ్టులు బాధితులకు పంపించి, వారు సంతకం చేసిన తర్వాత తదుపరి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 100కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని పోలీసులు తెలిపారు. సైబర్ నేరాలపై చట్టపరమైన చర్యలు ప్రారంభించారమని, ఇది సీ-మిత్ర కార్యక్రమం విజయానికి నిదర్శనంగా అధికారులు పేర్కొంటున్నారు. సీ-మిత్రలో మరో కీలక అంశం ఏమిటంటే.. బాధితులు 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే, వెంటనే సీ-మిత్ర బృందం స్పందిస్తోంది. ఎఫ్ఐఆర్ నమోదు అయిన తర్వాత, దాని కాపీని నేరుగా బాధితుల మొబైల్‌కు మెసేజ్ రూపంలో పంపిస్తున్నారు. దీంతో పారదర్శకత పెరిగి, బాధితులకు పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుంది. డిజిటల్ సదుపాయాలు లేని బాధితుల కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బషీర్‌బాగ్ సైబర్ క్రైమ్ స్టేషన్‌లో సంతకం చేసిన ఫిర్యాదు పత్రాలను పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపే వెసులుబాటు కల్పించారు. సీ-మిత్ర కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు 24 మంది సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. రెండు షిఫ్ట్‌ల్లోసేవలు అందిస్తున్నారు. బాధితుల కోసం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు వర్చువల్ హెల్ప్‌డెస్క్ అందుబాటులో ఉంది. ఈ సమయంలో సైబర్ నేరాలకు సంబంధించిన అన్ని సందేహాలకు సీ-మిత్ర బృందం సమాధానాలు ఇస్తోంది. సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి భయపడే వారు చాలా మంది ఉంటారు. అయితే సీ-మిత్ర కార్యక్రమం ద్వారా బాధితుల్లో భరోసా, పోలీసులపై నమ్మకం, ఫిర్యాదు చేయాలనే ధైర్యం పెరిగిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

## - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ




మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో సోమవారం స్వయం సహాయక సంఘాలకు చెక్కులు అందజేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో సోమవారం 582 స్వయం సహాయక సంఘాలకు రూ. 1,91, 83,496 విలువైన చెక్కులను కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌తో కలిసి పంపిణీ చేశారు. కుటుంబానికి మహిళ వెన్నెముకషబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ప్రతి కుటుం బానికి మహిళ వెన్నెముక లాంటిదని, ఒక ఇంటి అభివృద్ధి ఆ ఇంటి ఆడపడుచు ఆర్థిక స్థితిగతులపైనే ఆధారపడి ఉంటుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోందని తెలిపారు. ఈ నిధులు మహిళల వ్యాపారాలకు, వారి పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడి కావాలని ఆకాంక్షించారు. గతంలో వడ్డీలు కట్టలేక మహిళా సంఘాలు పడ్డ ఇబ్బందులు తనకు తెలుసని, ఇప్పుడు ఆ భయం అవసరం లేదన్నారు. పైసా వడ్డీ లేకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలని సూచించారు. కామారెడ్డిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతామన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారత విషయంలో ఎలాంటి రాజీ పడబోమని, మెప్మా ద్వారా ఇలాంటి ఎన్నో పథకాలను నేరుగా మహిళల దరికి చేరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మధుమోహన్, మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఆర్డీవో వీణ, తహసీల్దార్ జనార్దన్ పాల్గొన్నారు.

# శ్రీ మఠం లో స్వర్ణ పల్లకోత్సవం

**మంత్రాలయం, జనవరి 19 నీలగిరి వార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామి మఠంలో రాఘవేంద్రుని స్వర్ణ పల్లకోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం శ్రీ మఠంలో స్వర్ణ పల్లకి సేవ చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించి, మంగళ హారతులు ఇచ్చిన అనంతరం బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ మఠం ప్రాకారంలో అర్చకులు వేదవ్యాస స్వామి, సహాయ పీఆర్వో హొన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో వైభవంగా సేవా దారులతో అశేష జనవాహిని సందడి మధ్య రాఘవేంద్రస్వామి నామస్మరణతో శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ప్రాంగణం మారు మ్రోగింది. అనంతరం సేవా దారులకు ప్రత్యేక భాగ్యం కల్పించారు. సేవా దారులతో భక్తులకు శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుధేంద్ర తీర్థులు ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్, మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్, పీఆర్వో నరసింహ మూర్తి, సెక్యూరిటీ సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది, శ్రీ మఠం సిబ్బంది పాల్గొన్నారు.



## దేవాలయాల ఇనాం భూములను ఆక్రమించుకోకుండా కాపాడండి ఉసుకప్ప పెద్దయ్య

**మంత్రాలయం, జనవరి 19 నీలగిరి వార్త**

మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామం కాపురస్తుడైన ఉసుకప్ప పెద్దయ్య అను నేను వ్రాసుకున్న విన్నపం ఏమనగా చిలకలడోన గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ 65ూా 65దీ 65జ లో విస్తీర్ణం 7 ఎకరాలు కలదుమా తాతల కాలం నుండి వంశపర్యాపరంగా ఇప్పటివరకు మేము లక్ష్మమ్మ అవ్వ గుడి పూజారులుగా కొనసాగుతున్నాము. లక్ష్మమ్మ అవ్వ గుడి ఇనాం భూమి పక్కన పొలం వారు ఆక్రమించడం జరిగింది.అందులో గోనెపోగు నీలమ్మ, గోనెపోగు దేవారం ఫేక్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఫేక్ డెత్ సర్టిఫికెట్ ను తీసుకొని రెవెన్యూ అధికారుల చుట్టు తిరుగుతున్నారు భాస్కర్ యాదవ్ అండ దండ తో సరైన ఆధారాలు లేకపోయినా డబ్బులు ఇస్తే పని అవుతుందని ఇనాం భూమి పట్టా కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతూన్నారు. లక్ష్మమ్మ గుడి దేవాలయం, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం,కు సంబంధించిన ఇనాం భూములను ఎవ్వరికీ కూడా ఎటువంటి పట్టాలు మంజూరు చేయ రాదని, మరియు భూమి నీ ఆక్రమించి సాగు చేసుకుంటున్న వారిని భూమి నుంచి ఖాళీ చేయించి గుడి భూమీ నీ లక్ష్మమ్మ అవ్వ గుడి పూజారి గా కొనసాగుతున్న మాకు అనుమతిని ఇవ్వాలని మంత్రాలయం తాసిల్దార్ మేడం ను విన్నవించుకుంటున్నాను.



## వాడ బలిజ కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి పిక్కీ నాగేంద్ర

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : వాడబలిజ కుల అభ్యున్నతి కోసం. ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో సోమవారం డిటి రవికుమార్ కు తూర్పు గోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర వినతి అందజేశారు.పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి విద్యా,ఉద్యోగం,ఆర్థికంగా ఉపాధి కల్పనలో ప్రభుత్వం సహకారం అందిస్తుందని రాష్ట్ర జనాభాలో మూడు శాతం ఉన్న వాడబలిజ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రంగాలలో అత్యంత వెనుకబాటులో ఉన్న వాడబలిజ కులస్థుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాడబాలిజ కులస్తుల అభివృద్ధికి సహకరించాలని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో కారే పోసి, ఉప్పాడ భూచక్రవర్తి, కోనాడ జోసెఫ్, చేపల త్రినాథ్, మైలపల్లి రమణ, పిక్కి బాబురావు, గుత్తుల గోవిందు, సింగిరి శ్రీను, కందాల సుబ్బారావు, పుక్కల్ల బ్రదర్స్, ఎరిపిల్లి మల్లేష్.. తదితరులు పాల్గొన్నారు.



## నేతన్నలకు ప్రభుత్వం శుభవార్త

### - థ్రిఫ్ట్ నిధులు విడుద చేసినట్లు మంత్రి సవిత వెల్లడి

**అమరావతి,జనవరి19 నీలగిరి వార్త**

ఏపీలో నేతన్నలకు కూటమి ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. చేనేతలకు సంబంధించి త్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఏపీ మంత్రి సవిత మీడియాకు వెల్లడించారు. 2025-26కు సంబంధించి మొదటి విడత నిధులను విడుదల చేశామని పేర్కొన్నారు. 133 చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లు జమ చేశామని వెల్లడించారు. నిధుల విడుదలతో 5,726 నేతన్నలకు లబ్ధి చేకూరనుందని చెప్పుకొచ్చారు.సంక్రాంతి ముందు రూ.5 కోట్ల ఆప్కో బకాయిలు చెల్లించామని మంత్రి సవిత ప్రస్తావించారు. డిసెంబరులో రూ.2.42 కోట్ల బకాయిలను ఆప్కో చెల్లించిందని గుర్తుచేశారు. రెండు నెలల వ్యవధిలో రూ.9 కోట్లకు పైగా నేతన్నలకు అందజేశామని వివరించారు. చేనేత రంగ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా త్రిఫ్ట్ ఫండ్ నిధుల విడుదలపై కూటమి ప్రభుత్వానికి, మంత్రి సవితకు చేనేత సహకార సంఘ ప్రతినిధులు, నేతన్నలు ధన్యవాదాలు తెలిపారు.

# తామర పువ్వు ఆకారంలో శత్రువును చుట్టుముట్టినట్లుగా మార్కాపురం నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్తం అధికారుల వైఫల్యం బహిర్గతం

**మార్కాపురం జిల్లాజనవరి 19 నీలగిరి వార్తప్రతినిధి**

మార్కాపురం పట్టణంలోని ప్రధాన వాణిజ్య, వైద్య కేంద్రాలైన మున్సిపాలిటీ రోడ్డు బజార్, వెంకటరమణ స్టూడియో రోడ్డు, పరిసర ప్రాంతాలు నేడు పూర్తిగా ట్రాఫిక్ పద్మవ్యూహంగా మారాయి. తామర పువ్వు ఆకారంలో శత్రువును చుట్టుముట్టే యుద్ధ వ్యూహాన్ని తలపించేలా, వాహన రద్దీ ప్రజలను అన్ని వైపులా ముట్టడించిన పరిస్థితి నెలకొంది. పట్టణంలోకి ప్రవేశించడం సులభమైనా, బయటకు రావడం మాత్రం నరకయాతనగా మారిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో ప్రైవేట్ హాస్పటల్లు అధికంగా ఉండటంతో రోజూ వేలాది మంది రోగులు, వారి బంధువులు, అంబులెన్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే రోడ్డు మీదే అనధికారిక బండ్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్ల పార్కింగ్‌కు అడ్డూ అదుపు లేకుండా పోయింది. ఫలితంగా రహదారులు కుదించబడి, వాహనాలు ఒకదానికొకటి చిక్కుకుని గంటల తరబడి కదలలేని దుస్థితి నెలకొంది.రోడ్ల ఇరువైపులా కూరగాయలు, పండ్లు, తినుబండారాల బండ్లు వరుసగా నిలిపివేయడంతో పాదచారులకు నడవడానికి కూడా స్థలం లేకుండా పోయింది. అత్యవసరంగా హాస్పటల్‌కు చేరాల్సిన రోగులు ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుని విలువైన ప్రాణకాలాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుండటం పాలనా యంత్రాంగానికి తీరని అవమానంగా ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. సైరన్ మోగిస్తూ వచ్చిన అంబులెన్సులు కూడా దారి లేక నిలిచిపోవడం ఇక్కడ నిత్య దృశ్యంగా మారింది.ఉదయం, సాయంత్రం వేళల్లో బజార్లకు వచ్చే జనాలు, స్కూల్ వాహనాలు, ఆసుపత్రుల రద్దీ అన్నీ కలసి చిన్న రోడ్లపై భారీ భారాన్ని మోపుతున్నాయి. అయినప్పటికీ ట్రాఫిక్ నియంత్రణకు సరైన చర్యలు లేకపోవడం, నో పార్కింగ్ బోర్డులు కేవలం పేరుకే పరిమితమవడం అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు.ఈ సమస్యపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పోలీస్ శాఖ, మున్సిపల్ అధికారులు కేవలం తాత్కాలిక చర్యలకే పరిమితమవుతూ బాధ్యత నుంచి తప్పించుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోకపోవడం, బండ్లకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించకపోవడం వల్లే ఈ ట్రాఫిక్ పద్మవ్యూహం రోజురోజుకు బలపడుతోందని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖలు మేల్కొని అక్రమ పార్కింగ్‌ను పూర్తిగా తొలగించడం, హాస్పటల్ పరిసరాల్లో నో పార్కింగ్ జోన్‌లను కఠినంగా అమలు చేయడం, బజార్లకు ప్రత్యేక స్థలాలు కేటాయించి నిరంతర ట్రాఫిక్ పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.



# మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయం పనుల సమగ్ర సమీక్ష చేసిన ఇన్‌చార్జ్ ఎస్పీ

### - వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్

**మార్కాపురం జిల్లాజనవరి :19 నీలగిరి వార్త ప్రతినిధి.**

మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలించి, వివిధ విభాగాల నిర్వహణకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ప్రదేశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిసిఆర్‌బీ, స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, డీపీఓ తదితర కీలక విభాగాల ఏర్పాట్లకు సంబంధించిన పనులను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. నూతనంగా ఏర్పడిన జిల్లాకు అనుగుణంగా అన్ని విభాగాలు సమర్థవంతంగా పనిచేసేలా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అదేవిధంగా పోలీస్ క్వార్టర్స్ చుట్టూ ఉన్న ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ,అక్కడ భద్రతా ఏర్పాట్లు, పరిశుభ్రత, మౌలిక వసతుల మెరుగుదలపై పలు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బందికి అవసరమైన వసతులు మెరుగుపరచడంతో పాటు, కార్యాలయాల్లో పరిపాలనా సామర్థ్యం పెంచేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట మార్కా పురం డీఎస్పీ యు. నాగరాజు, ఇన్‌స్పెక్టర్ యం. శ్రీనివాసరావు, మార్కాపురం సీఐ యం. సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్ఐ సైదులు బాబు, పెద్దారవీడు ఎస్ఐ సాంబశివయ్యతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాంపురంలో భూములు రిసర్వే ప్రారంభం

**మంత్రాలయం, జనవరి 19 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల పరిధిలో గల రాంపురం గ్రామంలో సోమవారం రోజున మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు భూముల రీ సర్వే కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి, మరియు దశరథ రామిరెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించి భూముల రీసర్వేను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రీ సర్వేను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు నిర్ణీత గడవలోపే రీసర్వే పూర్తి చేయాలని అలాగే రైతులకు తగు న్యాయం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## దళిత సాలోమోన్ ను హత్య చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి- ఏపీ ఎమ్మార్పీఎస్

**కర్నూల్, జనవరి 19 నీలగిరి వార్త**

పల్నాడు జిల్లాలో జరిగిన దళితుడి హత్యను ఖండిస్తున్నామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ అన్నారు. కర్నూలులోని అంబేద్కర్ భవన్ దగ్గర ముఖ్య నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ, పల్నాడు జిల్లాలో మంద సాలోమోన్ అనే దళితున్ని హత్య చేయడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామని, హత్యకు గురైన దళితుడు ఒక రాజకీయ పార్టీ కార్యకర్త మాత్రమే కాదు ఒక కుటుంబానికి ఆధారమని ఆయనపై దాడి జరిగి చికిత్స పొందుతూ మృతి చెందడం అత్యంత బాధాకరమని, రాజకీయ విభేదాలు కారణాలతో దళిత వ్యక్తిని అమానుషంగా హత్య చేయడం ప్రజాస్వామ్య విలువలకు తీరని మచ్చ అని అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి నిష్పక్షపాతంగా దోషులు ఎవరైనా సరే రాజకీయాలకు అతీతంగా కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయంతో పాటు పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జయన్న, జిల్లా నాయకులు ట్రైలర్ రాముడు, ప్రకాష్, నగేష్, మరియు జిల్లాలోని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీర్లపోటీలో ఇద్దరు యువకుల దుర్మరణం

### - అతిగా బీర్లు తాగి మృత్యువాత

**తిరుపతి,జనవరి19 నీలగిరి వార్త**

పీలేరు నియోజకవర్గంలో గుండెలు పిండేసే విషాద ఘటన చోటుచేసుకుంది. కేవీపల్లి మండలం బండవడ్డీపల్లి గ్రామంలో బీర్ల పోటీల పేరుతో అతిగా మద్యం సేవించిన ఇద్దరు యువకులు మృతిచెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మృతిచెందిన ఇద్దరు యువకులు.. ఒక్కొక్కరు 19 బీర్లు తాగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బండవడ్డీపల్లికి చెందిన ఆరుగురు యువకులు.. బీర్లు తాగేందుకు పోటీ పెట్టుకున్నారు. ఈ క్రమంలో వారు ఏకంగా 19 బీర్లు తాగినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో పరిమితికి మించి బీర్లు తాగడంతో ప్రాణపాయ స్థితికి చేరుకున్నారని పోలీసులు పేర్కొన్నారు. బీర్లు తాగుతున్న సమయంలో యువకుల్లో ఒకడైన మణికుమార్ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే సహచరులు అతడిని పీలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రికి తీసుకెళ్లే లోగానే మణికుమార్ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనలో మరో యువకుడు పుష్పరాజ్ కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అతడిని వెంటనే ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ పుష్పరాజ్ కూడా మృతి చెందాడు. ఒకే ఘటనలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడం గ్రామంలో తీవ్ర కలకలం సృష్టించింది.బండవడ్డీపల్లి గ్రామంలో ఈ ఘటనతో శోకసంద్రం అలుముకుంది. మృతిచెందిన యువకుల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. గ్రామస్థులు ఈ ఘటనను తలచుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న కేవీపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. అతిగా మద్యం సేవించడమే మృతికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన యువతకు ఒక కఠిన హెచ్చరికగా నిలుస్తోంది. మద్యం సేవనంలో హద్దులు దాటితే ప్రాణాలకే ప్రమాదమని వైద్యులు సూచించారు. మద్యం పోటీలు, అతిగా సేవించడం ప్రాణాంతకంగా మారుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.